అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

గురువారం 04 మే 2023







విద్యుత్ షాక్‌తో పాడే గేదె మృతి

నవతెలంగాణ - కాటారం



భూపాల్ పల్లి జిల్లా కాటారం మండలంలోని జాదురావుపేట గ్రామానికి చెందిన గోమాస రమేష్ చెందిన పాడే గేదె కరెంట్ షాక్ కు గురై బుధవారం మతి చెందింది. గ్రామానికి చెందిన గోమాస రమేష్ తన పాడి గేదెను మందలోకి పంపించగా కాపరి జాదురావుపేట శివారులో పంట పొలాల్లో ఆ గెదెలను మేపుతున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయ బోర్ కోసం నిర్మించిన ట్రాన్స్ ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి పాడి గేదే అక్కడికక్కడే మతి చెందింది. దాని విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని గేద యజమాని తెలిపారు. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఈ ప్రమాదం జరిగినట్లు బాధిత రైతు ఆరోపించారు. విద్యుత్ శాఖ, ప్రభుత్వం సంయుక్తంగా తనను ఆర్థికంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేశారు.



ఓటమెరుగని నాయకుడు ఎమ్మెల్యే నన్నపనేని

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ - మట్టేవాడ

తన అలాగే ఓటమి ఎరుగని నాయకుడు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అని ఆయనను కాపాడుకోవాల్సిన బాధ్యత తూర్పు ప్రజలపై ఉన్నదని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ మండలం పుప్పాలగుట్టలోని పార్క్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అధ్యక్షతన ఆయన పాల్గొని మాట్లాడారు. తాను అభిమానించేది ఎన్టీఆర్ ఆతరువాత కేసీఆర్ అన్నారు. నాడు ఎన్టీ ఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే నేడు కెసిఆర్ పేదలకు సన్న బియ్యంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. సంఘెం మండలంలో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కులో 10 వేల నుండి 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆ ఉద్యోగాల్లో తూర్పు ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అవకాశాలు కల్పించడం తన బాధ్యత అన్నారు. వరంగల్ నగరంలో ఆజం జహీ మిల్ మూతపడ్డాక యువతకు ఉపాధి కరువైందని, ఆ కొరతను తీర్చేందుకు మెగా టెక్స్టైల్ పార్కు నిర్మాణానికి పూనుకున్నారన్నారు. ఆ పార్కులో ఒక్కొక్క కంపెనీలు కార్యక్రమాలను మొదలు పెట్టాయని అన్నారు. గహలక్ష్మి పథకం కింద మరిన్ని ఇల్లులు కావాలని ఎమ్మెల్యే వినతి పత్రం అందించాడని ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం అభివద్ధికి మంత్రి సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. తూర్పు నియోజకవర్గాన్ని మరింతగా అభివద్ధి చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గుండేటి నరేందర్ , బయ్య స్వామి, భోగి సువర్ణ సురేష్, గందె కల్పన నవీన్, సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండలో 5న మంత్రి కేటీఆర్ పర్యటన

విజయవంతానికి కసరత్తు

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'దాస్యం'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 5న హన్మకొండ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో బహిరంగ సభను విజయవంతం చేయడానికి చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా, స్థానిక శాసనసభ్యుడిగా రూ.181 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను మంత్రి కేటీఆర్ చేయనుండడంతో కాజీపేటలో భారీ బహిరంగసభకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్స్ హై స్కూల్ మైదానంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో మంత్రి ప్రసంగించనున్నారు. ఈ సభ విజయవంతాన్ని చీఫ్ విప్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో మంత్రి కేటీఆర్ బహిరంగసభ ద్వారా రాజకీయంగా ప్రతిపక్షాలను ఎండగట్టడానికి ఈ సభ వేదికగా మారనుంది. కాజీపేటలో ఈ బహిరంగసభను పెట్టడం ద్వారా రైల్వే ప్రాంత అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించే అవకాశముంది. ఇటీవల కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్, పిఓహెచ్ షెడ్, వ్యాగన్ పరిశ్రమలకు సంబంధించి, బీఆర్ఎస్,



బీజెపి, కాంగ్రెస్‌ల మధ్య తీవ్ర విమర్శలు చేసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో కాజీపేట ప్రాంతంలో బహిరంగసభను ఏర్పాటు చేసి బీజెపిని లక్ష్యంగా చేసుకొని ఈ సభను సక్సెస్ చేసి బిజెపిని చావుదెబ్బతీయడానికి వ్యూహాత్మకంగా ఇక్కడ నిర్వహిస్తున్నట్లు రాజకీయ పరిశీలకులకు వ్యాఖ్యానిస్తున్నారు.

బలప్రదర్శనగా మారనుందా..?

మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం ద్వారా స్థానిక శాసనసభ్యుడి కృషితో జరిగిన పనులను ఫోకస్ చేసుకునే అవకాశం దక్కనుంది. ఇదిలావుంటే త్వరలో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సైతం శంకుస్థాపనలు చేయడం ద్వారా స్థానికులకు ఊరట కలిగించే ప్రయత్నం చేయనున్నారు. కాజీపేట ప్రాంతంలో కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డికి స్థానికంగా పట్టుండడం, రైల్వే సమస్యలపై రైల్వే కార్మికుల్లో వున్న అసంతృప్తి నేపథ్యంలో ఉభయతారకంగా బిఆర్ఎస్‌కు మేలు చేసే

ముందస్తు వ్యూహమేనా..?

త్వరలో కాజీపేట ప్రాంతంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా రైల్వే వ్యాగన్ పరిశ్రమకు శంకుస్థాపన కార్యక్రమముంటుందని బీజేపీ నేతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ ప్రధాని రాక సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో ఇంతకంటే ముందుగానే కాజీపేట ప్రాంతంలో బిఆర్ఎస్ భారీ బహిరంగసభను నిర్వహించి బిజెపిని ముఖ్యంగా రైల్వే అభివృద్ధిపై ఇరుకున పెట్టాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఏదేమైనా కాజీపేటలో మంత్రి కేటీఆర్ బహిరంగసభ అటు విపక్షాలకు, ఇటు బీఆర్ఎస్ మధ్య రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి.

సత్తా చాటడానికి 'దాస్యం' సమాయత్తం

మంత్రి కేటీఆర్ బహిరంగసభను విజయవంతం చేసి సత్తా చాటాలని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు విజయాన్ని తన ఖాతాలో వేసుకునే క్రమంలో ఈ బహిరంగసభను తొలి ప్రచార సభగా మలుచుకునే అవకాశం లేకపోలేదు. కాజీపేట రైల్వే అభివృద్ధిపై అలుముకున్న రాజకీయ వివక్షను మంత్రి కేటీఆర్ ఎండగట్టే అవకాశాలు అధికంగా వున్నాయి. ఈ సభ అనంతరం అధికార పక్షానికి, ప్రతిపక్షాలకు మధ్య రాజకీయ విమర్శలు మరింత పదునెక్కే అవకాశం లేకపోలేదు. చేసిన అభివృద్ధిని చెబుతూనే కేంద్రంలోని ప్రధాని మోదీ అసమర్ధ పాలన, వరంగల్, హన్మకొండ జిల్లాలో కుంటుపడ్డ రైల్వే అభివృద్ధి, విభజన చట్టంలోని హామిలను తుంగలోకి తొక్కడం వంటి పలు అంశాలపై 5వ తేదీన మంత్రి కేటీఆర్ పదునైన రాజకీయ విమర్శలు ఎక్కుపెట్టే అవకాశముంది. ఏదేమైనా ఈ బహిరంగసభను విజయవంతం చేయడానికి వచ్చే ఎన్నికలకు ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు.

విధంగా ఇక్కడ సభను సక్సెస్ చేసి సత్తా చాటాలని బీఆర్ఎస్ వర్గాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి.



కంటి వెలుగును కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని 23, 27 వార్డులు ప్రభుత్వ పాఠశాల, సెంట్ మారియా హైస్కూల్లో నిర్వహించబడుచున్న కంటి వెలుగు క్యాంపులను బుధవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి కలెక్టర్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. క్యాంపులో ఏర్పాటుచేసిన సదుపాయాల గురించి సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపులకు వచ్చే ప్రజల కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని, సంబంధించిన వైద్య పరీక్షల ఆధారంగా కండ్ల అద్దాలను పంపిణీ చేయాలని చేయాలన్నారు. అధిక సైట్ ఉన్నవారికి మెరుగైన వైద్యం కోసం సిఫారసు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్, కంటి వెలుగు ప్రత్యేక అధికారి డాక్టర్ ఆశాజ్యోతి, సంబంధిత వైద్యాధికారులు పాల్గొన్నారు.



బందోబస్తు ఏర్పాట్లను

సీపీ పరిశీలన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 5న హన్మకొండ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఇందుకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లను బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ పరిశీలించారు. మంత్రి కేటీఆర్ ఎర్రగట్టు గుట్టలోని కిట్స్ కళాశాల మైదానంలో హెలికాప్టర్‌లో దిగనుండడంతో అక్కడి హెలిప్యాడ్ నిర్మాణం పనులు, చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లతోపాటు, బారికేడ్ల నిర్మాణం మొద లైన అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటనలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం, హంటర్‌రోడ్డులోని సైన్స్ సెంటర్ ప్రారంభోత్సవం, నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేయనుండడంతోపాటు కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్స్ మైదానంలో నిర్వహించే బహి రంగ సభకు ఏర్పాటు చేయనున్న బందోబస్తు ఏర్పాట్లను, తీసుకోవాల్సిన జాగ్రత్త లపై పలు సూచనలు చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్‌కు ఇబ్బం దులు జరుగకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు ట్రాఫిక్ ఎసిపికి వివ రించారు. ఈ పరిశీలనలో సెంట్రల్ జోన్ డిసిపి ఎంఎ బారి, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్‌కుమార్, ఎసిపిలు తిరుమల్, కిరణ్‌కుమార్, శ్రీనివాస్ మధుసూదన్, నాగయ్య, ఇన్స్‌పెక్టర్లు షఉకూర్, రాజు, శ్రీనివాస్, సతీష్, ఆర్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేది మా ప్రభుత్వమే : చీఫ్‌విప్

నవతెలంగాణ-హన్మకొండ



ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు కష్టపడి పండించిన ధాన్యం తడిసి నష్టపోవడం చాలా బాధాకరమని, నష్టపోయిన రైతులను ఆదుకునేది చిల్లర మల్లర మాటలు మాట్లాడే వారు కాదని తెలంగాణ ప్రభుత్వమేనని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. రేపు హనుమకొండ జిల్లాకు మంత్రి కేటీఆర్ వస్తున్న సందర్భంగా బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపు హనుమకొండ జిల్లాలో రూ.181కోట్ల45 లక్షలతో చేపట్టిన పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు మంత్రి కేటీఆర్ వస్తున్నారని అన్నారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు హెలికాప్టర్లో హుస్నాబాద్ నుండి హనుమకొండ కిట్స్ కాలేజీ మైదానంలోకి చేరుకుంటారని, కళాశాలలో జరిగే కార్యక్రమంలో పాల్గొని 3.45 గంటలకు బాలాజీ గార్డెన్లో వర్ధన్నపేటలో జరిగిన క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందిస్తారని తెలిపారు. అనంతరం హంటర్ రోడ్డులోని సైన్స్ సెంటర్లో నూతన బిల్డింగ్ ప్రారంభించి 57వ డివిజన్‌లో వైకుంఠ ధామాన్ని ప్రారంభిస్తారని, హసన్‌పర్తిలో రూ.5కోట్లతో ఏర్పాటు చేయనున్న మినీ స్టేడియంను ప్రారంభిస్తారన్నారు. సాయంత్రం 6గంటలకు కాజీపేటలోని సెయింట్ గాబ్రియల్ మైదానంలో 50వేల మందితో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివద్ధి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 60 లక్షల గులాబీ సైన్యం కలిగిన బీఆర్ఎస్ కార్యకర్తలకు అనుబంధ సంఘాలకు ఉపయోగపడేలా హనుమకొండ బాలసముద్రంలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కూడా ప్రారంభిస్తారని అన్నారు. రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే కాంగ్రెస్ బీజేపీలను నమ్మొద్దన్నారు. మొన్న అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10000 ఇచ్చింది కేవలం కేసీఆర్ మాత్రమేనని, కాంగ్రెస్, బిజెపి పాలిత ప్రాంతాల్లో రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి నాయకులకు నెత్తి కత్తి ఏదీ లేదని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో నష్టపోయిన రైతులకు రూపాయి ఇవ్వకుండా ఎనలేని ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు ఏమీ చేయని పార్టీలు ఇక్కడ ఏం ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదు అన్నారు. రేపు జరిగే కేటీఆర్ బహిరంగ సభను అధిక సంఖ్యలో ప్రజలు హాజరై బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, గ్రంథలయ చైర్మన్ అజీజ్ ఖాన్, టిఆర్ఎస్ పర్సనల్ కన్వీనర్ తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,వికలాంగుల కమిటీ చైర్మన్ వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్యదర్శుల సమ్మె @ 6వరోజు

రెగ్యులరైజ్ చేయాలని వినూత్న నిరసనలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యదర్శుల నిరవధిక సమ్మె బుధవారం 6 వరోజు కొనసాగింది. కళ్ళకు గంతలు కట్టుకొని పంచాయతీ కార్యదర్శులు వినూత్న నిరసన చేపట్టారు. ప్రొబేషనరి పూర్తియినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం దురదష్టకరమన్నారు. గామపంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు,సిబ్బందితో కలిసి కష్టపడి పనిచేయటం ద్వారా గ్రామలన్ని సస్యశ్యామలం అయ్యాయన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శులు నరేశ్,ప్రసాద్,సాయి చరణ్, రాజు,కుమార స్వామి, ప్రవిన్, సమ్మరాజు, సునీత, సరితా, వెన్నెల, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవదిక సమ్మెకు మండల కాంగ్రెస్ నాయకులు జడ్పీటీసీ గుడాల అరుణ - శ్రీనివాస్,డీసీసీ ఉపాధ్యక్షులు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, రైతు నాయకులు వామన్ రావ్, ఎస్సీ సెల్ మహాదేవపూర్ మండలప్రధానకార్యదర్శి కొండగొర్ల సంతోష్ మద్దతు తెలిపారు.

గణపురం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సమ్మె బుధవారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న పంచాయితీ కార్యదర్శు కు కాంగ్రెస్ పార్టీ నాయకుడు భువన సుందర్ కష్ణ సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉద్యోగులందరూ తగిన గుణపాఠం చెపుతారన్నారు. పంచాయతీ కార్యదర్శులు శరత్. పుప్పాల శ్రీకాంత్. ముక్కెర హేమంత్. సాయిని రమేష్. శఫీ. రాజు. అజయ్. నరేష్. రాకేష్. నవీన్. శ్రావణి. దివ్య శ్రీ .సరిత. గౌతమి. తదితరులు పాల్గొన్నారు

కాటారం :మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన దీక్షకు బుధవారం బీజేపీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రుపట్ల సునీల్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. వారికి ప్రభుత్వ పరంగా అందే అటువంటి జీతభత్యాలను చెల్లించాలని అన్నారు. మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, ఎంపి టిసి ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, బొడ్డు శివకుమార్ పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె బుధవారానికి 6వ చేరుకుంది. సమ్మెలో మహిళా కార్యదర్శిలు రంగోలితో ముగ్గులు వేస్తూ ప్రభుత్వానికి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మాచపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లెల్లో అభివద్ధి పనుల్లో జూనియర్ పంచాయితీ కార్యదర్శిల వివిధ శాఖలతో సంబంధం లేకుండా వందరకాల పనులు, వంద మంది అధికారులు పనులు అప్పగిస్తారు అన్నారు. కానీ తమను ఎవరూ పట్టించుకోవట్లేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. జనరల్ సెక్రటరీ వైనాల రమాదేవి కోశాధికారి కుమార్ పంచాయితీ కార్యదర్శిలు శంకర్, కోటి మమత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ రంగోలి ముగ్గుతో ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్న కార్యదర్శులు.

మహాముత్తారం :మండలంలోని కార్యదర్శుల నిరవధిక సమ్మె ఆరవ రోజులో భాగంగా వంట వార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీపీ రత్నం సుభద్ర , జడ్పిటిసి లింగమల శారద , పిఎసిఎస్ చైర్మన్ సోమశాంత కుమార్ ,మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి మద్దతు తెలిపారు. పభుత్వం స్పందించి వెంటనే పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరారు.



మేడారం మహాజాతర-2024 తేదీలు ఖరారు

ఎండోమెంట్ ఆవరణలో

పూజారుల ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ -తాడ్వాయి





మేడారంలో వచ్చే సంవత్సరం 2024లో నిర్వహించే శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర ముహూర్తం తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోమెంట్ కార్యాలయంలో పూజారులు, ఇతరులు సమావేశమయ్యారు. ఫిబ్రవరి 21వ తేదీ కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారు. ఫిబ్రవరి 22వ తేదీ గురువారం చిలకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారు. ఫిబ్రవరి 23వ తేదీన వన దేవతలకు మొక్కుల చెల్లింపు. ఫిబ్రవరి 24వ తేదీన తల్లుల వనప్రవేశం ఉంటుంది. 28 బుధవారం నాడు తిరుగువారం పండుగ పూజలు ముగింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ మేడారం జాతరపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టాలని తెలిపారు. యాదాద్రి, కొండగట్టు జాతరల వలె, మేడారం జాతర కూడా అభివద్ధి చేయాలని పేర్కొన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పూజారులకు పర్మినెంట్ గెస్ట్ హౌస్ నిర్మించాలని కోరారు. జాతర సమయంలో భక్తులు మేడారం చేరుకోక ముందే, జాతర వారం రోజుల ముందుగానే భక్తులు రాకుండా కఠినమైన ఆంక్షలు విధిస్తున్నారని, భక్తులు మేడారం జాతర ప్రాంగణంలో పూర్తిగా నిండిపోయిన అనంతరం వాహనాల మళ్లింపు తదితర చర్యలు తీసుకోవాలని, దీనిపై పోలీసు అధికారులు పునః పరిశీలించాలని కోరారు. జాతరలో అభివద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలని ఉద్దేశంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యింత ముందస్తుగానే జాతర తేదీలను ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్ధబోయిన మునేందర్, సిద్ధబోయిన అరుణ్, లక్ష్మణరావు, కొక్కెర కష్ణయ్య, మహేష్, చందా భుజంగరావు, చందా రఘుపతి, చేల రామయ్య, సిద్దబోయిన రమేష్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, కాక వెంకటేశ్వర్లు, కాక భుజంగరావు, కిరణ్, కాక అమత, కాక కనకమ్మ, గోవిందరాజు పూజారి దబ్బకట్ల గోవర్ధన్, పగిడిద్ద రాజు పూజారి పెనక బుచ్చరాములు, పూజారులు ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమ్మె డిమాండ్లు పరిష్కరించకుంటే పొదుపు

సంఘాల లావాదేవీలన్నీ బందు చేస్తాం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా పొదుపు సంఘాలలో గ్రామస్థాయి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వేలాదిమంది వివోఏలు చేస్తున్న సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే అన్ని రకాల లావాదేవీలు బంద్ చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఐకేపీ వివోఎలు తాహసిల్దార్ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా, వంటా,వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గత నెల 17వ తేదీ నుంచి విధులను బహిష్కరించి వేలాదిమంది సమ్మె చేస్తుంటే వారి సమస్యలు పరిష్కరించకుండా, వేతనాలు పెంచకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా, సెర్ప్ సంస్థ నుంచి గుర్తింపు కార్డు ఇవ్వకుండా, 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఇప్పటికైనా వివోఏలను చర్చలకు పిలిచి వారి యొక్క డిమాండ్స్ అమలు చేయాలని అన్నారు. వారిని విధులలో చేరేటట్టు చూడాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క వివోఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల సుధాకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కందుల శోభారాణి, సంఘం జిల్లా కన్వీనర్ చింత మౌనిక కో కన్వీనర్ పురుషోత్తం, కష్ణవేణి, నెహ్రు, శ్రీలత, వసంత, మురళి, ఉమా, రాధిక, కుమారి, సైదులు సిఐటియు నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, ఇసంపెల్లి సైదులు, వాసం దుర్గారావు, తోట శ్రీనివాస్, రుజన్య తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు బుధవారం మండలం లోని పరుశురాంపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పక్షాన నిలబడి రైతు అభివద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నాడన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోని విక్రయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో డబ్బులు వారి అకౌంట్లో పడుతాయన్నారు. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కర్ రావు, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మోటపోతుల శివశంకర్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, నాయకులు గండు శ్రీధర్, గంధం ఓదాకర్, ఆకుల రవీందర్, పోతుల విజేందర్, చెన్నాబోయినా కష్ణ, గాజర్ల చింటూ గౌడ్, హాఫీజ్ పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

మండలంలోని పరశురాంపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం చల్ఫూర్ శివారు కుంద య్యపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహెూత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం చివరి రోజు కావడంతో ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఒక్కొక్క ఆలయానికి రూ.50,000 చొప్పున విరాళాన్ని అందించారు.

క్రీడలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



క్రీడలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. బుధవారం బల్దియా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నగర మేయర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యువత శారీరకంగా దఢంగా ఉండాలనే ఉద్దే శంతో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ వ్యాప్తంగా సుమారు 52 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బల్దియా పరిధి 4 నియోజక వర్గాల్లో 4 మినీ స్టేడియంలను ఒక్కొక్కటి రూ.5 కోట్లతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 5న మంత్రి కేటీఆర్ బల్దియా పరిధి హన్మకొండ, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో 2 స్టేడియాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. బల్దియా ఇండోర్ స్టేడియంలో క్రీడలు నేర్చుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. నెల రోజుల పాటు జరిగే ఈ సమ్మర్ క్యాంపు చిన్నారులకు దోహదపడతాయన్నారు. శిక్షణ పూర్తయిన తరువాత ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, అడిషనల్ కమిషనర్లు రవీందర్, అనిసుర్ రషీద్, డీఎఫ్ఓ శంకర్ లింగం, బయలజిస్టు మాధవ రెడ్డి, ఈఈ సంజయ్ కుమార్, జేఏసీ చైర్మన్ గౌరీ శంకర్, బల్దియా అధికారులు పాల్గొన్నారు.



వీఓఏల నిరవధిక సమ్మె @17వ రోజు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వీఓఏల నిరవధిక సమ్మె బుధవారం 17వ రోజు కొనసాగింది. కలెక్టరేట్ ముందు వంటా వార్పు కార్యక్రమంతో నిరసన తెలిపారు. తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం అని జిల్లా వీఓఏ నాయకులు ప్రమీల, సజన్, రాజమణి, అనిల్, శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఓఏలు పాల్గొన్నారు.



పోచమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా నాగపురి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నాగపురి శ్రీనివాస్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ల మల్లికార్జున్, ముఖ్య సలహాదారులుగా కోల జనార్ధన్, వడ్లకొండ నారాయణ , మోటపోతులు శివ శంకర్, చందర్, దూడపాక శంకర్, పోతర్ల అశోక్,ఇమ్మడి వెంకటేశ్వర్లు , ముక్కెర సాయిలు , బోనాల రాజమౌళి, బొట్లపాటి నాగేశ్వరరావు, పొట్ల సురేష్ , ఓల్లాల సుదర్శన్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కొయ్యల గౌతమ్‌ను ఎన్నుకున్నారు. మీడియా రంగం నుండి కత్తెర రామకష్ణ పావుశెట్టి శ్రీనివాస్ పసునూటి రవీందర్, దూలం కుమార్ గౌడ్, బత్తిని విష్ణు ఉన్నారు. అనంతరం ఆలయంలోని అమ్మవారికి చీర సారె గాజుల సమర్పించి కోటగుళ్ళు ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ పూజలు చేశారు. ఆలయ పునర్నిర్మాణం పై తిరిగి ఆదివారం గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి సలహాలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్వాహకులు చిలుమోజీ భాస్కర్, రామస్వామి, శంకర్,కిరణ్, పెద్దరాజు చిన్నరాజు ,పాశికంటి లింగయ్య, రౌతు కిషోర్, పాశికంటి రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు మరువలేనివి

యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్

నవతెలంగాణ - కాటారం

పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు మరవలేనివి అని యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ తో కలిసి బుధవారం పుట్ట లింగమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని నియోజకవర్గానికి ఒక మంచి నాయకుడైన పుట్ట మధు కి జన్మనిచ్చిన మహానుభావురాలు పుట్ట లింగమ్మ అని కొనియాడారు. మంథనిలో ఎన్నో ఏళ్లుగా చీకటి బ్రతుకులు, బతుకుతున్న ప్రజలు ఈరోజు ఆర్థికంగా, అభివద్ధిలో ముందు ఉందంటే అది కేవలం పుట్ట మధు ఆలోచనలేనని అన్నారు. కరోనా విజంభిస్తున్న సమయంలో ఇంటికి పెద్ద కొడుకుల ప్రతి ఇంటి కష్టసుఖాలను పంచుకొని పెద్దదిక్కుగా నిలిచిన ఘనత పుట్ట మధుదేనని అన్నారు. నియోజకవర్గంలో పుట్ట లింగమ్మ ట్రస్టు సేవలు చాలా కుటుంబాలకు పెద్దదిక్కుగా పనిచేశాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి పుట్ట మధును అధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు.



మన భవిష్యత్తు నిలబెట్టుకుందాం

ప్రజా సేవకులు భూక్య దేవ్ సింగ్

నవతెలంగాణ - ములుగు

ములుగు మార్పునకు శ్రీకారం చుట్టి మన భవిష్యత్తు నిలబెట్టుకుందామని ప్రజా సేవకులు భూక్య దేవ్ సింగ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలను నుండి వచ్చిన నిరుద్యోగ యువత ప్రజాసేవకులు భూక్య దేవ్ సింగ్ గ్రూప్-2, గ్రూప్-4 స్టడీ మెటీరియల్స్ ను దాదాపు 150 మందికి బుధవారం అందించారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా తొమ్మిది మండలాలలో ఆరువేల పైచిలుకు నిరుద్యోగ యువతకు మెటీరియల్స్ అందివ్వడం జరిగిందనిఅన్నారు. రాజకీయ నాయకుల మాటలకు మోసపోవద్దని అన్నారు. భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించే వారికి పట్టం కట్టాలని అన్నారు. అవసరమైన కావలసిన స్టడీ మెటీరియల్స్ అందివ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి,రాజు కుమార్,గణేష్ లతోపాటు దాదాపు 15 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.



రాంపూర్‌లో బొడ్రాయి వేడుకలు ప్రారంభం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర పంచాయతీ రాంపూర్ గ్రామంలో బొడ్రాయి వేడుకలు బుధవారం దేవత మూర్తుల విగ్రహాలను తీసుకురావడంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పెట్రోల్ బంక్ కోటగడ్డ క్రాస్ రోడ్డు నుండి మొదలుపెట్టి అరుణోదయ కాలనీ వరకు విగ్రహాలను పూల రథంలో తయారుచేసిన వాహనంలో ఉంచి ఊరేగింపుగా ప్రతిష్టాపన స్థలానికి తరలించారు. మహిళలు అభిషేకం చేశారు. నేటి నుండి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బొడ్రాయి కమిటీ అధ్యక్షులు ఈదునూరి వెంకట పాపిరెడ్డి తెలిపారు. రాంపూర్, పస్రా, నాగారం గ్రామస్తులందరూ పాల్గొని విజయవంతంగా పూర్తి చేద్దామని అన్నారు.



వైభవంగా ధ్వజారోహణం


హేమాచలంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

ప్రముఖుల సందర్శన

నవతెలంగాణ-మంగపేట

హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుదవారం ఉదయం 10 గంటలకు ధ్వజారోహణం, మూర్తికుంభస్థాపన, మండలారాధన, అగ్నప్రతిష్టాపన, శ్రీవేణుగోపాలస్వామి స్నపనం, సుదర్శన హెూమం, మహానివేదన కార్యక్రమాలను యాజ్ఞికులు అమరవాది మురళీక్రిష్ణమాచార్యులు, రుత్వికులు పెరంబుదూరు మదన్మోహనాచార్యులు, పవన్కుమారాచార్యులు, రామనర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట ఆలయ ప్రాంగనంలోని యాగశాలలో యజ్ఞాచార్యులు అగ్నప్రతిష్ట పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం ప్రధాన ఆలయ ముఖ





మండపంలోని ఇత్తడి ధ్వజస్థంభం వద్ద ధ్వజారోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో గరుడాళ్వారుల ప్రతిమను తెల్లని వస్త్రంపై చిత్రించి ధ్వస్థంభంపైకి ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు క్రతువు నిర్వహించారు. అనంతరం గరుడ ముద్దలను ఎగురవేసి స్వామి అమ్మవార్ల కల్యాణానికి గరత్మంతుడి ద్వారా ఆహ్వానం పంపే తంతు పూర్తి చేశారు. సాయంత్రం 6 గంటల నుండి చతుస్థానార్చన, బలిహరణ, దేవతాహ్వానం, బేరీపూజ, నివేదన, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిసినట్టు ప్రకటించారు. కార్యక్రమంలో ఈవో శ్రవణం సత్యనారాయణ, చైర్మన్ నూతులకంటి ముకుందం, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కాలమల రాజశేఖరశర్మ వెంకటనారాయణశర్మ, రాజీవ్ నాగ శర్మ, పవన్ కుమారాచార్యులు, ఈశ్వరచంద్ రామానుజ, సిబ్బంది సీతారాములు, సుధీర్, గణేష్, అజయ్, నవీన్, నాగార్జున, పుల్లయ్య, నాగేశ్వరరావు, నర్సింహారావు, లాలయ్య, బోయిలు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రత వారోత్సవాలు

నవతెలంగాణ- కాటారం

మే ఒకటి నుంచి వారం రోజులపాటు జరగనున్న విద్యుత్ వారోత్సవాల సందర్భంగా కాటారం సబ్ స్టేషన్ వద్ద బుధవారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొని వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ విద్యుత్ వాడకాన్ని ఆదా చేసుకుంటే సామాన్యులకు ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. విద్యుత్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని అన్నారు. ఏడి నాగరాజు మాట్లాడుతూ విద్యుత్ భద్రత సూత్రాలు జీవన రేఖలని అన్నారు. అధికారులు సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ విద్యుత్తును వేసేవి కాలంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని కోరారు. ప్రజలకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.ఎంపీటీసీ తోట జనార్ధన్ మాట్లాడుతూ వేసవికాలం దష్ట్యా మంచినీరు అందించుటకు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు. ప్రజలు విద్యుత్తు పట్ల అవగాహన చేసుకుని నాణ్యత కలిగిన పరికరాలతో విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు, కాటారం విద్యుత్ ఏఈ బి మేఘనాథ్, బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, భూపెల్లి రాజు,



కిరణ్, శ్రీనివాస్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో నేడు ఉదయం 10 గంటలకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ గుర్రాల ప్రశాంత్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ ఆవరణలో జరిగే సదస్సుకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు హాజరుకానున్నందున వినియోగదారులు, రైతులు, యువకులు, మహిళలు పాల్గొనాలని కోరారు. సకాలంలో హాజరై సూచనలు, సలహాలను పాటించాలని ప్రశాంత్ రెడ్డి కోరారు.

తిమ్మంపేటలో వైద్య శిబిరం.. ఇంటింటికీ ఫీవర్ సర్వే

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని తిమ్మంపేటలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎంపీఓ పి శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో కొద్ది రోజులుగా డెంగ్యూ, విష, వైరల్ జ్వరాలు ప్రబలుతుండడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో మంగపేట, బ్రాహ్మణపల్లి ప్రభుత్వ వైద్యులు అల్లి నరేష్, కారం నిఖిల్ కుమార్, ఎసీహెచ్ మొబైల్ టీమ్ వైద్యాధికారి డాక్టర్ నాగ అనీష్ వైద్యాధికారులతో పాటు 12 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని వీధులలో పర్యటించి పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్, ఫాగింగ్, లార్వా స్ప్రేయింగ్ చేయించి సుమారు 35 మందికి మందికి ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయనున్నట్లు తెలిపారు. జ్వరంతో బాదపడుతున్న సుమారు వంద మంది నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్యం వల్ల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్య పరీక్షలు చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ కోరం క్రాంతి కుమార్, జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం దుర్గారావు, మండల ప్రత్యేక అధికారి తుల రవిలు సందర్శించినట్లు ఎంపీఓ శ్రీనివాస్ తెలిపారు. ఎల్టీ లలితారాణి, రాంబాబు, సీహెచ్ఓ సత్యవతి, హెచ్ఈఓ అబ్బాస్, హెచ్వీ గంగమ్మ ఏఎన్ఎం లలిత, రమాదేవి, ఆశలు పాల్గొన్నారు.

వయోవృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవాలి

సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి


నవతెలంగాణ -మహాముత్తారం



మండలంలో ఏ వృద్ధులు కూడా హింసకు గురికాకుండా చూసుకోవాలని, కన్న తల్లిదండ్రులను హింసిస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు అని, వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సఖి సెంటర్ సిఏ గాయత్రి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 పై మహా ముత్తారం మండల కేంద్రంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల స్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఆమె హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసి లింగంపల్లి శారద ,ఎంపీపీ రత్నం సుభద్ర,ఎంపీటీసీ , శ్రీపతి సురేష్, పి.ఎ. సి .ఎస్ సి చైర్మన్ సోమ శాంత కుమార్ ,పోలారం సర్పంచ్ వి. సరిత, కునుకునూరు సర్పంచి లక్ష్మీ తో పాటు సఖి కేసు వర్కర్ మాదవి, తాసిల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, భాగ్యలక్ష్మి ఏపిఎం రామకష్ణ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ముకునూర్ గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ -మహదేవపూర్



కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా మహదేవపూర్ ఉమ్మడి మండలం ముకునూర్ గ్రామంలోని గొత్తికోయగూడెంలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన గ్రామస్తుల సమావేశంలో వలిమెల ఎస్సై2 శివకుమార్ మాట్లాడారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇటీవల కాలంలో పెరిగిపోయినటు మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై, ఫేక్ కాల్స్‌పై అవగాహన కల్పించారు. పాస్వర్డ్‌లు, ఇతరులతో పంచుకోవద్దన్నారు. ఎవరైనా ఇటువంట బారిన పడితే వెంటనే పోలీస్‌లకి సమాచారం అందించాల సూచించారు. సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు : ఎస్సై

నవతెలంగాణ -మహాముత్తారం



ఎవరు మావోయిస్టులకు సహకరించకూడదని, సహకరించిన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎస్సై సుధాకర్ అన్నారు. బుధవారం మహాముత్తారం మండలం సింగారం గ్రామ పరిధి దండేపల్లిలో స్పెషల్ పార్టీ బృందంతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా అనుమాదాస్పద వ్యక్తులు సంచరిస్తే వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని అన్నారు. అడవిలో వన్య మృగాలను వేటాడడం, ఉచ్చులు పెట్టడం, కరెంటు తీగలు పెట్టడం వంటివి చేయకూడదని అన్నారు. అలా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎవరైనా గుడుంబా పెట్టి అమ్మితే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ప్రజలు యువత గుడుంబా, గుట్కా, గేమింగ్,, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎండాకాలం దృష్ట్యా ప్రజలు వ్యవసాయ పనులు ఎండ రాకముందుకే ముగించుకోవాలన్నారు. వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



గౌరవ లాంఛనాలతో ఎస్సై ఇంద్రయ్య అంత్యక్రియలు

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా ఎటునాగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ కేసు ఎంక్వయిరీ నిమిత్తం వెళ్తుండగా ప్రమాదవశాత్తు మరణించిన ఎటునాగారం సెకండ్ ఎస్సై ఇంద్రయ్య అంత్యక్రియలకు తన స్వగ్రామం అయిన పలువెల్పుల మండలం హసనపర్తి హనుమకొండ నందు ములుగు ఎస్పీ గౌస్ ఆలం హాజరై ఇంద్రయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఎసీప మాట్లాడారు. ఎస్సై ఇంద్రయ్య మరణం దురదృష్టకరమని అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ పట్ల ఉన్నత గౌరవం కలిగిన వ్యక్తిగా నిస్వార్థ సేవలు అందించాడని తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున తన కుటుంబానికి అందాల్సిన అన్ని బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఏటూర్ నాగారం ఏఎస్పి సిరి శెట్టి సంకీర్త్ ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఇంద్రయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తన హఠాన్మరణం తీవ్ర బాధను కలిగించిందని ఇంద్రయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇంద్రయ్య మత సాంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాలకు జిల్లా ఎస్పీ, ఏఎస్పి హాజరై పోలీస్ గౌరవ లాంచనలతో అంత్రక్రియలు జరిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం,ఏటూరునాగారం సీఐ రాజు, ఎస్బి సిఐ శ్రీనివాస్, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హెూమ్ గార్డ్స్ స్వామి, ఏటూరునాగారం ఎస్ఐ రమేష్, కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్, ఆర్ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా, వైద్య, ఉపాధి హక్కుల సాధనకు ఉద్యమిద్దాం : ఏఐవైఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్య వైద్య ఉపాధి హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి శ్రీకాంత్ హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం కొమురయ్య భవన్‌లో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని అలాగే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ ఇచ్చి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ హామీ నెరవేర్చలేదన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు యువతను దూరం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తానని, నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి కింద రూ.3016 ఇస్తానని గద్దినెక్కి నేడు హామీనే మరిచిందన్నారు. జాబ్ క్యాలెండర్ రూపొందించాలని డిమాండ్ చేశారు. యువజనుల హక్కుల సాధనకోసం ఏఐవైఎఫ్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు తిరుపతి, వెంకటేష్, ప్రేమ్ కుమార్, రమేష్, చారి, శేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సూపర్ మార్కెట్‌ను ఎస్సై ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూరు చౌరస్తా వద్ద అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన శ్రీ సాయి గణేష్ సూపర్ మార్కెట్‌ను బుధవారం కొయ్యూరు ఎస్సై నరేష్ ప్రారంభించారు. అనంతరం సూపర్ మార్కెట్ నిర్వాహకులు గట్టు జనార్ధన్‌కి ఎస్సై నరేష్ శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా సూపర్ మార్కెట్ నిర్వాహకులు గట్టు జనార్ధన్ మాట్లాడుతూ.. కొయ్యూరు సమీప గ్రామ ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందుబాటులోకి తీసుకురావడానికి సూపర్ మార్కెట్ ఏర్పాటు చేశామన్నారు. అన్ని రకాల వస్తువులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. వివిధ ప్రాంతాల నుండి సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వారు మొదటి రోజే కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు, అడవి సోమన్‌పల్లి సర్పంచులు సిద్ది లింగమూర్తి, కోటారి శారద బాపు, ఎంపీటీసీ మండపు రామ్ భాయి, ఉప సర్పంచ్ మమత, మండల కో ఆప్షన్స్ సభ్యులు ఎండి అయుబ్ ఖాన్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరు అయిన చెక్కులను బుధవారం ఎంపీపీ బి రాణీబాయి రామారావు పంపిణీ చేశారు. మహాదేవపూర్ మండలంలో ఇటీవల పెండ్లిలు చేసుకున్న ఆడపిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం తరుపున 29మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష116 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సంద్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం సీఎం కేసీఆర్ అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ మంచినీళ్ళ దుర్గయ్య, తశిల్దారు మాధవి, డీటీ కష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు లబ్దిదారులు పాల్గొన్నారు.



తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో మే 7వ తేదీన హైదరాబాదులోని సరూర్నగర్‌లో తలపెట్టిన తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా మంథని నియోజక వర్గ ఇన్చార్జి కందుగుల రాజన్న పాల్గొని మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే తెలంగాణ భరోసా సభకు మేధావులు, విద్యార్థులు, కార్యకర్తలు అభిమానులు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. బీఎస్పి కాటారం మండల ప్రధాన కార్యదర్శి యం. డి మౌలానా, సెక్టర్ అధ్యక్షులు కోడిపెల్లి సంధాన్, కార్య కర్తలు బొడ్డు సాగర్,మెట్టు పూరుషోత్తం,ప్రభనందం తదితరులు పాల్గొన్నారు



మహాదేవపూర్ మండలలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మహాదేవపూర్ : మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు ఎండీ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ భరోసా సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 7న హైదరాబాదులోని సరూర్నగర్‌లో తలపెట్టిన తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్‌ను మంథని నియోజక వర్గ ఇన్చార్జి కందుగుల రాజన్న, బీఎస్పీ నాయకులు కలిసి ఆవిష్కరించారు. బీఎస్పి జయశంకర్, భూపాలపల్లి జిల్లా మైనార్టీ జిల్లా కన్వీనర్ ఎండీ అమీన్, కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, నాయకులు బిక్షపతి, ఎస్ కే అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



వంశీ కుటుంబానికి అండగా ఉంటాం

జెడ్పీటిసి తుమ్మల హరిబాబు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన యార్లగడ్డ వంశీ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని జెడ్పీటిసి తుమ్మల హరిబాబు అన్నారు. బుధవారం సోమలగడ్డ గ్రామంలో వంశీ కుటుంబాన్ని తల్లిదండ్రులు భార్యాపిల్లలను జడ్పీటిసి, బీఆర్ఎస్ సభ్యులు కలిసి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రహదారి ప్రమాదంలో వంశీ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని, ఇది చాలా బాధాకరమని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.6వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో గూడూరు శ్రీను, గోదా కనకయ్య నామాల మురళి, కీర్తి రవి, మునిగాల వెంకన్న ఇంద్రారెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, భగవాన్ రెడ్డి, శంకర్ ఫక్రుద్దీన్, సోమల గడ్డ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు .



మందులు అందజేత

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేటలో బుధవారం జరిగిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు రూ.10 వేల విలువ గల మందులను మైక్రో యూత్ నాయకులు, సామాజిక సేవకులు ఎండి.గఫార్ తెలిపారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన ప్రజలకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. గ్రామంలో కొన్ని రోజులుగా ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురై జ్వరాల బారిన పడుతుండడంతో వైద్యాధికారులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో రోగులకు ఉచిత మందులు అందజేసినట్టు గఫార్ తెలిపారు.





ఆపద సమయంలో అండగా నిలిచిన బాల్యమిత్రులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో 1997-98 ఏడవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రుడు పంతంగి బిక్షపతి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న క్రమం లో అతని ఆసుపత్రి ఖర్చులకు రూ.6వేలు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షు డు అమడగాని రాజుయాదవ్ రూ.2వేలు ఆర్థిక సహాయం చేశా రు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, మాజీ ఎంపీపీ వల్ల దాసు రంగయ్య, ఎల్లయ్య, సాయిలు, రమేష్, రాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

చిట్టిమల్ల భార్గవికి డాక్టరేట్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్‌అండ్ బిజినెస్ మనేజ్మెంట్ పరిశోధకురాలు చిట్టిమళ్ల భార్గవికి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి డాక్టోరాటే ప్రకటించారు, డాక్టర్ చిట్టిమళ్ళ భార్గవీ 'ప్రొడక్టివిటీ అండ్ ప్రాఫిటబిలిటి అఫ్ సెలెక్ట్ బ్యాంక్స్ ఇన్ ఇండియా' అనే అంశంపై విభాగ పర్యవేక్షకులు డాక్టర్ జి.శశిధర్‌రావు పర్యవేక్షణలో పూర్తిచేశారు. వరంగల్‌కు చెందిన డాక్టర్ చిట్టిమళ్ళ భార్గవి ప్రస్తుతం వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ ఎంబీఏ విభాగంలో సహాయ ఆచార్యులు గా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది డాక్టర్ చిట్టిమళ్ళ భార్గవిని అబినందించారు.

కేసీఆర్ హయాంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-ఐనవోలు

రాంనగర్‌లో శివ పంచాయతన శ్రీఆంజనేయస్వామి వనగ్రహదేవతా సహిత ధ్వజ శిఖర బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ హయాంలోనే పురాతన దేవాలయాలకు సైతం పూర్వ వైభవం వచ్చిందని, ధూప దీప నైవేద్యాలకు నోచుకుంటూ, అనేక దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ జరుగుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని రాంనగర్‌లో జరిగిన రాంనగర్ శివ పంచాయతన శ్రీ ఆంజనేయస్వామి వనగ్రహ దేవతా సహిత ధ్వజ శిఖర బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వ జన్మ సుకతం అన్నారు. ఆలయ అభివద్ధికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవిందర్‌రావు, ప్రభుత్వ న్యాయవాది తక్కళ్ళపల్లి శ్యాంసుందర్‌రావు, సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అకాలవర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని, ఎలాంటి కోతలు విధించకుండా ప్రభు త్వం తక్షణమే కొనుగోలు చేసి రైతాంగానికి మద్దతు ధర చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్రకన్వీనర్ మోర్తాల చందర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దామెర ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం తమ ప్రతినిధులతో కలిసి సందర్శించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కొనుగోలుదారులు తమ ధాన్యాన్ని తూకం వేసుకోకుండానే, తక్కీట్ ఇవ్వకుండానే గన్నీ సంచులు మాత్రమే, ఇచ్చి రైతులని నేరుగా రైస్ మిల్లు వద్దకు తీసుకెళ్లి, యజమానికి తూకంతో అప్పగించాలని సూచిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లరు క్వింటాకు10కేజీల చొప్పున తడిసిన ధాన్యానికైనా, తడవని ధాన్యానికైనా, ఒకేరీతిలో తరుగుదల పేరుతో తూకం తగ్గించి తీస్తున్నారని, దీనివలన క్వింటాల్‌కు రూ.250లతో పాటు, రవాణా చార్జీలు, హమాలీ ఇతర చార్జీలతో సహా రైతులే నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. దీనిపై వ్యవసాయ మార్కెట్లలో పంటలు విక్రయించుకునే రైతులను దళారులు మోసం చేస్తున్నారని ఆ దళారుల మోసాల బెడద నుండి రక్షించేందుకే ప్రభుత్వం ఏ ఊర్లో పండించుకున్న రైతుల ధాన్యాన్ని అదేఊర్లో ఏజెన్సీల ద్వారా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఎలాంటి ఖర్చులు లేకుండా రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, నాయకులు రాజు ,మహేందర్, రైతు నాయకులు సాంబరాజు, సురేష్, రాకేష్, రాజు, పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సరిగ్గా లేక ప్రజల ఇబ్బందులు

అనారోగ్యాల బారిన పడుతున్న కాలనీవాసులు



నవతెలంగాణ-కాజీపేట

డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో మురికి నీరు నిలిచిపోయి ప్రజలు కాలనీవాసులు తీవ్రఇబ్బందులు పడుతూ అనారోగ్యాల బారిన పడుతున్నారు. కాజీపేట మండలం 46 డివిజన్ పరిధిలోని మడికొండ డిజిల్ కాలనీ ఖండాల దాబా వెనకాల గల నెహ్రూ నగర్ నందు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఇళ్ల మధ్యలో నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి నీరు నిలవడంతో పందులు స్వైర విహారం చేస్తూ దోమల బెడాధ పెరిగి ప్రజల అనారోగ్యాల బారిన పడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు నీరు ఇళ్లలోకి చేరడంతో కాలనీవాసుల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని కాలనీవాసులు చెబుతున్నారు. ప్రజలకు ఇబ్బందిగా మారిన డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం కొరకు నూతన డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న మతోన్మాద శక్తులు

డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్



నవతెలంగాణ-హన్మకొండ

పత్రిక స్వేచ్ఛను ఆరెస్సెస్ బీజేపీ మతోన్మాద శక్తులు హరి స్తున్నాయని డివైఎఫ్ఐ హన్మ కొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. బుధవారం ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ హన్మ కొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల విజయ్‌కుమార్ అధ్యక్షతన ప్ర ముఖ పత్రికేయురాలు గౌరీలంకేశ్ చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించు కు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వే చ్ఛపై అవగాహన కల్పించటానికి ఈ దినోత్సవం జరుపుకుంటారన్నారు. విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం జరిగిందన్నారు. ఆరెస్సెస్ బీజేపీ మతోన్మాదులు పత్రిక స్వేచ్ఛను హరిస్తున్నాయని, నిజాన్ని నిర్భయంగా వినిపించే జర్నలిస్టుల గొంతుకలను కోస్తుందన్నారు. అందులో భాగంగానే జర్నలిస్ట్ గౌరీలంకేశ్‌ను కాల్చిచంపారన్నారు. పత్రికకు స్వేచ్ఛకల్పిస్తేనే సమాజంలో జరిగే పరిస్థితులను నిర్భయంగా వార్తలు రాయగలరన్నారు. దాని ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చిలుక జంపన్న, అనంతగిరి దేవేందర్, పండగ శివాణి, పాశం శ్రావణి, మడికొండ కుమార్, ప్రణయ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష్ కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులోని ఇందిరా ప్రియదర్శిని, ఖైరతాబాద్ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగంలో పరకాల లో తెలంగాణ ఉద్యమం దానిపై ప్రభావం, హిస్టరీ లోని తెలంగాణ పూల పండుగ బతుకమ్మ అంశములపై ప్రాజెక్టుల ద్వారా కళాశాల విద్యార్థులు విశ్వతేజ, శివ ,రవళి, సునీల్, మధు తో పాటు శశి శ్రీ ,అపర్ణ, వాసవి ,సింధు, అంజలీలు ప్రతిభ కనబరచడంతో వారిని అధ్యాపక బందం నవీన్, సుస్మిత ,రాజయ్య అశోక్ ,దుప్పటి సంజయ్ లు అభినందించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంతోష్ కుమార్ తెలిపారు.

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : దాస్యం



నవతెలంగాణ-కాజీపేట

ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలోని 56 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సిఎం సహాయనిధి ద్వారా చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం కాజీపేట మున్సిపల్ కార్యాలయంనందు నిర్వహించగా ముఖ్య అ తిథిగా చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ హాజరై చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ ద్వారా నిరుపేద ఆడపిల్లల వివాహాలకు ఒక్కొక్కరికి లక్ష పదహారు రూపాయల చొప్పున 31లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని. కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఒక మేనమామ అందించిన ఒక గొప్ప కానుకగా ప్రజలు భావిస్తున్నారన్నారు.

లక్షలాది మంది ఆడబిడ్డలకు ఒక గొప్పవరంగా కళ్యాణ లక్ష్మి పథకం మారిందనన్నారు. కళ్యాణ లక్ష్మీ షాధి ముబారక్ పథకాలు ఆర్థికంగా వెనుకబడిన పలు కుటుంబాలకుఆర్థిక చేయూతనంది స్తుంద న్నారు. 2014 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కళ్యా లక్ష్మీ, షాది ముబారక్ పథకాల ద్వారా 10 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత నిచ్చిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి స్థానిక నాయకుల ద్వారా వారి స్థితిగతులను తెలపడంతో తక్షణమే స్పందించి బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసాను కల్పించడం జరిగిందన్నారు. 26 మంది లబ్దిదారులకు 22 లక్షల విలువగల చెక్కులను అందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, చెన్నం మధు, సోదాకిరణ్, ఎలుకంటి రాములు, రైతుబంధు సమితి అధ్యక్షుడు కృష్ణ, టీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షులు రంజిత్, శివ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్ల గడుస్తున్న చేనేత వస్త్రాల విక్రయాలకు టెస్కో, ఆప్కో షాపులు ప్రారంభానికి నోచుకోలేదని, ప్రభుత్వ అనుమతితో షాపింగ్‌మాల్స్ మాత్రంపుట్టగొడుగుల్లా పుట్టుకొ స్తున్నాయని, చేనేత రంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ విమర్శించారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీని బుధవారం ఆయన సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వనం దేవరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులకు సరైన జీవనోపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పోచంపల్లిలో ఎన్నికల ముందు కేసీఆర్ జోల పట్టుకొని తెలంగాణ వచ్చాక చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఉండవని చెప్పారని 9 ఏళ్ల గడుస్తున్నా ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదని స్పష్టం చేశారు. షాపింగ్ మాల్స్ లో పవర్‌లూమ్ వస్త్రాలను కూడా చేనేత వస్త్రాలని ప్రజలను మోసం చేస్తున్నారని, ఇదేవిషయమై ఇటీవల వరంగల్ పట్టణంలోని కాసం షోరూమ్‌లో నకిలీ చేనేత వస్త్రాలను, పోచంపల్లి హ్యాండ్లూమ్ వస్త్రాలని విక్రయిస్తుండడంతో రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకొని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో, ఢిల్లీ పీఎం ఆఫీసులో, చేనేత జౌళి శాఖ కమి షనర్ కార్యాలయంలో, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఐటీ దాడులు జరుగుతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ శక్తులు చేనేతకార్మికుల శ్రమ దోపిడిని గురి చేస్తున్నారని అన్నారు.

చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఉందన్నారు. మంత్రి కేటీఆర్ ఈనెల 5న వరంగల్ పర్యటించనున్నారని, చేనేత వస్త్రాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల కూలీరేట్లను రెండింతలు చేసి, సొసైటీకి రూ.10లక్షల రుణాలు అందజేసి 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ కులస్తులందరూ సంఘటితమై బలమైన వ్యవస్థ నిర్మాణానికి అందరూ కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు దాసు నరేష్, గాజు యుగంధర్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ దాసరి సమ్మయ్య, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, సీపీఐ జిల్లా నాయకులు వంగరి సాంబయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివద్ధి చేస్తున్న పనులను చూసి ఆదరించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో రూ.3.50 కోట్లతో నూతనంగా వేసిన సిమెంటు రోడ్లను, కట్టు కాలువను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా రూ.20 లక్షలతో పీహెచ్‌సీ ఉపకేంద్ర భవననిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆత్మకూర్‌పెద్ద చెరువు నుండి బ్రాహ్మణపల్లి చెరువులోనికి నీటిని విడుదల చేశారు.అక్కడి నుండి అధికారులు,ప్రతినిధులతొ కలిసి గ్రామమంతా కలియ తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వరదలాగా నిధులు తీసుకువచ్చి శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేస్తున్నాననిపేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలన్నారు. ఇప్పటికే దళిత బంధు,డబుల్ బెడ్రూంలతొ పాటు అనేక సంక్షేమ పథకాలను అందించానన్నారు.ప్రతి కుటుంబానికి పార్టీలకుతీతంగా సంక్షేమ పథకాలు అందించానన్నారు.

ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని ఆదేశించారు. అందరికీ 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఎవరికి ఏ అవసరం వచ్చిన నా తలుపు తడితే మీ పనులు చేసి పెడతానన్నారు. ఎవరైనా నేరుగా రావచ్చుని..వెంటనే మీ సమస్య పరిష్కరిస్తానని భరోసానిచ్చారు.

మా ఉద్యోగాలను పర్మినెంట్ చేయించండి సార్ ...

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆత్మకూర్ మండల కేంద్రంలో పర్యటిస్తుండగా గ్రామపంచాయతీ ఉద్యోగులు ఒకేసారి ఎమ్మెల్యే కాళ్ల మీద పడి మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయించి భద్రత కల్పించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యేకు పంచాయతీ ఉద్యోగులు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని పంచాయతీ కార్మికులకు భరోసనిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్,పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భగవాన్ రెడ్డి, ఎంపీపీ మార్క సుమలత రజినీకర్,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి,ఉపసర్పంచ్ స్వాతి,గ్రామ అధ్యక్షులు పాపనిరవీందర్,బొల్లోజు కుమారస్వామి,జిల్లా నాయకులు కక్కెర్ల రాజు, బొమ్మగాని రవి గౌడ్,కంతాల కేశవరెడ్డి,దళిత బంధు కోఆర్డినేటర్ నత్తి సుధాకర్, పాక్స్ చైర్మన్ అంబాటి రాజస్వామి,పెరుమాండ్ల బిక్షపతి, రేవూరి ప్రవీణ్ రెడ్డి, భాష బోయిన సదానందం,పొగాకుల సంతోష్,పైడి తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు మోషన్ ఐఐటీ నీట్ హన్మకొండ బ్రాంచ్ ప్రారంభం



నవతెలంగాణ- హన్మకొండ

గురువారం ఉదయం 10:30 గంటలకు హన్మకొండ నయింనగర్‌లో రాజస్థాన్ కోటావారి మోషన్ ఐఐటీ, నీట్‌ఇనిస్ట్యూట్ హన్మకొండ నూతన బ్రాంచ్ ప్రారంభిస్తున్నట్లు, మోషన్‌ఐటీ,నీట్ హన్మకొండ బ్రాంచ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోషన్ ఎ డ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ సీఈఓ నితిన్‌విజయ్, ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందరాజుయాదవ్, కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ తాటికొండ రమేష్ , ఎన్ఐటి రిజిస్టర్ ఎస్. గోవర్ధన్ రావు, ఎస్సార్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ ఏనుగందుల వరదరెడ్డి, టీజీఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరు తిరుపతి రెడ్డి, ట్రాస్మా హన్మకొండ జిల్లా అధ్యక్షులు మడల సతీష్ , 52వ డివిజన్ కార్పొరేటర్ చాడస్వాతి-శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నారని కాలేజ్ ప్రారంభ కార్యక్రమం తర్వాత ఉదయం 11.30 గంటలకు హన్మకొండ అంబేద్కర్ భవన్ లో మోషన్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఫౌండర్ మరియు సీఈఓ నితిన్ విజయ్‌తో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులకు మోటివేషన్, కెరియర్ గైడెన్స్ సెమినార్ ఉంటుందని కావున పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగించుకోవాలని బ్రాంచ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు చేరవేయాలి : నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సోషల్ మీడియా సమీక్షా సమావేశంలో నాయిని రాజేందర్‌రెడ్డి, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్రకార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోవరంగల్ పార్లమెంట్ నియోజ కవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లతో టీపీసీసీ సోష ల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెట్టెం నవీన్, టీపీసీసీ సోషల్ మీడియా పార్లమెంట్ ఇంచార్జి మాహేశ్ బాబు వరంగల్ పార్లమెంటు పరిధిలో ఉన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలను సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో గుంటి స్వప్న, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, డివిజన్ సోషల్ మీడియా కో-ఆర్డినే టర్లు సంబరాజు, తిరుపతి సింగం ప్రశాంత్ జీవన్‌రెడ్డి, దొంతుల రాజేష్, వంగ పరహారం పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-కాజీపేట

గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలకు పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ అన్నారు. కాజీపేట మండలం మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రంలో వరంగల్ జిల్లా ఆశా కార్యకర్తలకు ఐదు రోజులపాటు హెచ్‌బీఎన్సీ, హెచ్‌బీవైసి నవజాత శిశువు గృహదర్శన సంరక్షణ, చిన్న పిల్లల గృహ దర్శనము కొరకు శిక్షణ కార్యక్రమము నిర్వహిస్తుండగా బుధవారం ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ వరంగల్ ప్రావీణ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ హాజరై ప్రారంభించారు. అనంతరంవారు మాట్లాడుతూ పిల్లల మరణాలు, అనారోగ్యం తగ్గించుట పసిపిల్లల పోషకాహార స్థితిని వృద్ధి చేయడం, తగిన పెరుగుదల అభివృద్ధిని నిశ్చయించుట కొరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ , పట్టణ ప్రాంతంలోని ప్రజలకు శిక్షణానంతరము ఆశా కార్యకర్తల ద్వారా మెరుగైన సేవలు అందించడానికి శిక్షణఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపాలరావు, జ్ఞాన సుందరి, దుర్గాబాయి మహి ళా శిశు వికాస కేంద్రం జిల్లా అధికారిని పి.జయశ్రీ, జిల్లా టిఓటిలు రజినీ, మేరీ, మనోజ, వరమ్మ, స్వరూప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత...

'నవతెలంగాణ' కథనానికి స్పందన




నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని ధర్మరావుపేట గ్రామ శివారులో అనుమతులు లేకుం డా నిర్మాణాలు చేస్తున్న ఫంక్షన్‌హాల్‌పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని నవ తెలంగాణ దినపత్రికలో ప్రచురణనైన 'అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి' అనే కథనానికి నర్సంపేట డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు స్పందించి బుధవారం ధర్మరావుపేటలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఫంక్షన్‌హాల్‌ని సందర్శించారు. గ్రామపంచాయతీ నుండి అనుమతులు పొందకుండా నిర్మాణం కొనసాగించడంపై గ్రామ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నూతన నిర్మాణాలకు గ్రామపంచాయతీ అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా నిర్మిస్తే చట్టపైన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. అనుమతి లేని నిర్మాణాలు వెంటనే కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శుని ఆదేశించగా, ఫంక్షన్‌హాల్‌లో నిర్మించిన గదిగోడలను డోజర్‌తో పంచాయతీ కార్యదర్శి సమక్షంలో కూల్చివేశారు.డివిజనల్ పంచాయతీ అధికారి వెంట ఎంపీవో పసరగొండ రవి, సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్, కారోబార్ రాములు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

చీఫ్‌విప్‌ను కలిసిన మున్సిపల్ కార్మికులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ కార్మికులకు మే డే సందర్భంగా 1,06,474 మంది కార్మికులకు రూ.1000 రూపాయలు రాష్ట్ర మున్సిపల్ కార్మికులకు వేతనం పెంచిన సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ నాయిని రవి, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ అధ్యక్షులు నద్దునూరి రాజేష్‌ఖన్నా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను కలిసి బొకేఇచ్చి కృజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పడాల రామ్మూర్తి, అర్బన్ మలేరియా 90 మంది అధ్యక్షులు అల్వాల ఉమేందర్, వాటర్ సప్లై అధ్యక్షులు పున్నంచందర్, ఎలక్ట్రిషన్ అధ్యక్షులు రవితేజ, సురేందర్, బషీర్ కుమార్, ము న్సిపల్ కార్మికుల అన్ని విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడిహీల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన కడియం, దాస్యం



నవతెలంగాణ-వేలేరు

ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఎండి.హనీఫ్ హుసేన్, ఎండి జనరల్ మెడిసన్ వారిచే నిర్వ హించబడుతున్న మేడి హీల్ హాస్పిటల్ ను మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. రైతుబజార్ రోడ్, కడియం శ్రీహరి ఇంటి పక్కన, సుబేదారి హన్మకొండలో మేడిహీల్ హాస్పిటల్ నిర్వహించబ డుతుంది. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్, కడియం శ్రీహరి మాట్లాడుతూ జనరల్ మెడిసన్‌లో ఎంతో అనుభవమున్న డాక్టర్ ఎండి.హనీఫ్ హుసేన్ సేవలు వైద్య చికిత్స కోసం జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతునిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


కార్మికుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కార్మికుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్ పర్తి మసీదు స్కూల్ అవరణలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ వారు మెగా హెల్త్ క్యాంప్ శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. లేబర్ కార్డు ఉన్న వారు ఈహెల్త్ క్యాంపులో పాల్గొని అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చున్నారు. శ్రమించే కార్మికులు ఆరోగ్యవంతులుగా జీవించుటకు కేంద్ర ప్రభుత్వం ఈ హెల్త్ క్యాంపులని ప్రతీ గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికుల ముందస్తు ఆరోగ్య పరీక్షల వల్లన వ్యాదుల బారిన పడకుండా జాగ్రత్త వహించవచ్చున్నారు.ఈ మెగా హెల్త్ క్యాంపులో హనుమకొండ జిల్లా కోర్డినేటర్ జావీద్, జనగామ జిల్లా కోర్డినేటర్ రామంచ సుమన్, మాజీ వార్డు మెంబర్ తాళ్ల రమేష్, వెట్కద్య బందం పాల్గొన్నారు.







హమాలీ కార్మికులకు టీ షర్టులను పంపిణీ చేసిన సర్పంచ్

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని నరసింగాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలుకేంద్రంలో పని చేస్తున్న అమాలి కార్మికులకు స్థానిక సర్పంచ్ దండంపెల్లి శ్రీలత సోమయ్యలు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా త్వరితగతిన కాంటాలు నిర్వహించి సకాలంలో రైతులకు సేవలు అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కప్పల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు సతీష్, రైతు సమన్వయ సమితి గ్రామ డైరెక్టర్ లింగయ్య పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండండి : డిఈ విజయ్

నవతెలంగాణ-గూడూరు



విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డిఈ విజయ్ అన్నారు. విద్యుత్ భద్రత, పొదుపు వారోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీతో పాటు, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ విద్యుత్ పరికరాలను వినియోగిస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం భద్రత, పొదుపు ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఈ కవిత, ఏఈ ప్రణీత్ కుమార్, ఆయోధ్యపురం ఏఈ అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



అకాల వడగళ్ల వానలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ కన్వీనర్ విజయ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మాణిక్యాపురం బిజెపి గ్రామ శాఖ బండ ఆంజనేయులు ఆధ్వర్యంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని వినతి పత్రం సెక్రెటరీకి ఇవ్వడం జరిగింది. అనంతరం మాణిక్యపురం గ్రామానికి నష్టపోయిన రైతులకు మొత్తం ఎన్నిఎకరాలకు నష్టపరిహారం ఇస్తున్నారో వారి పేర్లు బహిరంగంగా బయట పెట్టాలి లోపట లోపట రాయకుండా నిజమైన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరడం జరిగింది.ఎకరాకు యాభై వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాగం బాలరాజు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చౌదరిపల్లి సతీష్ బిజెపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి వడగం రాజేష్, భానుచందర్, ఉపాధ్యక్షులు కడకంచి కొమురయ్య, యువ మోర్చా నాయకులు గోదరాజు, బిజెపి నాయకులు కరుణాకర్, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

అంతర్ పంటలపై అవగాహన

నవతెలంగాణ-తరిగొప్పుల



మండలంలో గల 16 తండాల లోడి సాంఘిక సంస్థ ఆధ్వర్యంలో మనోస్ యునిదాస్ వారి సహకారంతో లోడి సంస్థ డైరెక్టర్ విజయ పాల్‌రెడ్డి అదేనుశారం అంతరా పంటల పైన కలిగే లాభాల పై కో ఆర్డినేటర్ బాల శౌరీ అధ్యక్షతన అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటలు వేయడం వల్ల దిగుబడులు తక్కువగా వస్తాయని, అంతరా పంటలు మొక్క జొన్నలో కందులు, పత్తిలో చిరు ధాన్యలు కందులు,పెసర్లు,మినుములు,బొబ్బర్లు లాంటివి వేయాలని,ఒకే రకమైన పంటలు వేయడం వల్ల కలిగే నష్టాలు జరుగుతుంది.ఇలా అంతర పంటలు వేయడం వల్ల ఒక పంట నష్ట పోయిన, అంతర పంట లాభాలు పొందాలన్నారు. దీన్ని వల్ల పూర్తిగా నష్ట పోకుండా ఉండొచ్చు అన్నారు.ఇలా చేయడం వల్ల భూ సారాన్ని కాపాడుకుని రాబోయే కాలంలో నష్టాలు జరగకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడం సత్యనారాయణ, రవీందర్, బిచ్చు, తిరుమల, రమేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

నవతెలంగాణ-పెద్దవంగర



రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొరిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ గాజుల శోభ ప్రసాద్ రావుతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు రైతన్నను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయన్నారు. అన్నదాతలకు ప్రభుత్వ అండగా ఉంటుందన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎర్ర గడ్డం సోమయ్య, సీసా రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబ్, రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కష్టా రెడ్డి, ఉపసర్పంచ్ ఉట్ల వీరారెడ్డి, నాయకులు ఎర్ర వెంకన్న, మండల రైతు సెల్ ఉపాధ్యక్షుడు డోనాల రత్నాకర్ రెడ్డి, ఎడ్ల చిరంజీవి, బిక్షపతి, బొమ్మిడి నాగమణి, కొత్త రాణి, తాళ్లపెల్లి మల్లేష్, తాళ్లపెల్లి రాజు, రంగు మధు, ఎర్ర ఉదయ్, ఎర్ర జగదీశ్, రంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఐదు రూపాయల భోజనం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు కేసముద్రం మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్ చేతుల మీదుగా సద్ది మూట కార్యక్రమం ప్రారంభించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా 5 రూపాయల భోజనం అందరికీ అందేలా సదుపాయం కల్పించాము. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని ఈ సద్ది మూట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రైతులు సకాలంలో వైద్యంకు ఇబ్బంది పడకుండా ఇక్కడ వైద్యం కూడా నిర్వహించడం జరుగుతుంది నిఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు జాటోత్ హరీష్ నాయక్, కూన భద్రాది, సంకు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాడి గేదె మృతి

నవతెలంగాణ-తొర్రూరు



విద్యుదాఘాతంతో పాడి గేదే మృతి చెందిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారంతొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని సోమ్లా తండాకు చెందిన జాటోత్ సంతోష్‌కు ఉన్న పాడి గేదే వ్యవసాయ క్షేత్రంలో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదే విలువ రూ.40 వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఘటన స్థలిని మండల పశు వైద్యాధికారి తేజావత్ వెంకన్న సందర్శించి పంచనామా నిర్వహించారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించి నష్టపరిహారం అందేలా చూస్తామని వైద్యాధికారి తెలిపారు.

మార్బల్ కార్మికుల సమస్యల పరిష్కారంకు కృషి చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

మార్బల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మార్క సాంబయ్యలు అన్నారు. తొర్రూరు మండల మార్బల్ వర్కర్స్ యూనియన్ స్థానిక మండల కమిటీని బుధవారం సిఐటియు కార్యాలయంలో జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు మార్బల్ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడిగా కొమ్మనబోయిన యాకయ్య, అధ్యక్షుడిగా మహమ్మద్ గనీ, కార్యదర్శిగా పండిత్ శర్మ, ఉపాధ్యక్షులుగా మాలోత్ రాములు, సాంబయ్య కోశాధికారిగా ఎస్కే జలీల్, సహాయ కార్యదర్శులుగా తేజ, భాష, సభ్యులు రాజేందర్, రామేశ్వర్, సాయి, పాషా, రాజు, వినోద్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జమ్ముల శ్రీనివాస్, మార్క సాంబయ్యలు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ కార్డులు తీసుకొని ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రతి ఒక్క పథకాన్ని లబ్ధి చేకూరే విధంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు కృషి చేయాలన్నారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ గనీ, పండిత్ శర్మలు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మార్బల్స్ యూనియన్ వర్కర్స్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బాధ్యతలు అప్పజెప్పినందుకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘం బలోపేతానికి శ్రమిస్తామని తెలిపారు.



జెపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి









నవతెలంగాణ-పెద్దవంగర

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయడంతో పాటుగా, ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షురాలు పావని డిమాండ్ చేశారు. బుధవారం పంచాయతీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్థానిక సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మకు వినతిపత్రం అందజేశారు. జేపీఎస్‌ల సమస్యలను మంత్రి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఐదు వేల ఉద్యోగాలను క్రమబద్ధీకరించిందని, పంచాయతీ కార్యదర్శులను ఎందుకు చేయలేదని ప్రశ్నించారు..? నాలుగు సంవత్సరాలు గడిచినా జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్తున్న తమకు గత రెండు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేలా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యదర్శుల సమ్మెకు సీనియర్ కార్యదర్శులు తాజుద్దీన్, వెంకన్న గ్రామపంచాయతీ సిబ్బంది నాయకుడు కుమారస్వామి ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్యదర్శుల విధులను తెలియజేసేలా ఎంపీడీవో కార్యాలయం ముందు వేసిన రంగవల్లిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మణికుమార్, మురళి, వీరన్న, రవి, రాజు, సురేందర్, భరత్, నరేష్, రమాదేవి, రజిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో...

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆరవ రోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన కొనసాగింది. డిమాండ్ల కోసం సమ్మెకు అప్పిరెడ్డిపల్లి సర్పంచ్ పుల్లిగిళ్ళ సుధాకర్‌తో పాటు గ్రామస్తులు మద్దతు తెలిపి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అమరేందర్,అనిల్ నాయక్, రాంబాబు, శ్వేత, పర్వానా, నాగరాణి, వాణిశ్రీ, సంధ్యారాణి, ఆశ్విని పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు రోజుల నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ సురేష్ బాబు అన్నారు. ఈ మేరకు తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమ్మె శిబిరానికి చేరుకొని వారు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సివైఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ ధరావత్ హరీష్ నాయకులు ప్రవీణ్, రాజశేఖర్, రాజేష్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమాచారం పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాకేష్ రాజేష్ రాజమణి విప్లవతో పాటు కలిసి కొంతమంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రేఖలు పట్టుకొని బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సరిత, ఉమేష్, మణిదీప్, అశ్విని, అరుణ, ప్రియాంక, రవితేజ, చందన పాల్గొన్నారు.

పాలకుర్తి : పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గత ఆరు రోజులుగా పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. మండల సభకు హాజరైన ప్రజాప్రతినిధులకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు.స్పందించిన ప్రజాప్రతినిధులు మండల సభలో పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు రమ్య, విద్యాసాగర్, వెంకటేష్, శ్రీకాంత్, మహేందర్, సంతోష్, సతీష్, కిషోర్, మోహన్, సారయ్య రాజు, ప్రియాంక, అనూష, పరశురాములు, గణేష్, లింగయ్య పాల్గొన్నారు.

భరోసా సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ భరోసా సభకు వేలాదిగా బహుజనులు తరలివచ్చి విజయవంతం చేయాలని బీఎస్పీ మండల కన్వీనర్ ఈదునూరి ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ భరోసా గోడపత్రికలను మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అవిశ్రాంతంగా పోరాడుతున్నారని, తెలంగాణ ప్రజల జీవితాలతో తొమ్మిదేండ్ల నుంచి చెలగాట మాడుతూ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం అంటే ప్రజల జీవితాలను ఎద్దేవా చేయడమేనని విమర్శించారు. ఆత్మీయ సమ్మేళనాలపై ఉన్న శ్రద్ధ అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతన్నలపై లేదని ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో మోసపోయిన తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈనెల 7న తెలంగాణ భరోసా సభను నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు ముఖ్య అతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారథ్యంలో తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఈదునూరి శ్రీకాంత్, గూడెల్లి మధు, త్యాగరాజు, శ్రావణ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు బుధవారం మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఇప్పటికే మేము వచ్చిన నాలుగు సంవత్సరాలలో 8000 ఉన్న జీతాన్ని 16, 600గా చేయడం ఈ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు నాయకులు దొంగరి శంకర్, కర్నే నాగరాజు, బిజ్జాల అనిల్, జంప, పారిశుద్ధ్య సిబ్బంది ప్రసాద్, నరసయ్య, అరవపల్లి వెంకన్న, రాజశేఖర్, రమేష్, గుడెల్లి సోమయ్య, వెంకన్న, పల్ల సోమ్మక్క, వంగాల్ల చంద్రమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాంపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల



భారతదేశంలో అణగారిన ప్రజలకు స్వచ్ఛ స్వాతంత్ర్యాలు ప్రసాదించాలని అంటారని తనం కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఇల్లెందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు. మండలంలోని రాంపురం గ్రామ చౌరస్తాలో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ తారాబాయి, వైస్ ఎంపిపి కట్టబోయిన శ్రీనివాస్, ఉప సర్పంచ్ యెడ పల్లి నవత, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షుడు శీలం శెట్టి రమేష్, గుండా వెంకటరెడ్డి,జి.మురళి తారక్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, కందునూరి శ్రీనివాస్, బాదావత్ ప్రతాప్,అజ్మీర వెంకన్న, జి.సత్రు, వై.కృష్ణరెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ ప్రముఖులు వై.ఉపేందర్, జగదిష్, యువత పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

నవతెలంగాణ-గార్ల

గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సేవలు అందిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని జేపీఎస్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కిషన్ నాయక్, రామ కృష్ణలు ప్రభుత్వాన్ని కోరారు. జేపీఎస్‌లను పర్మినెంట్‌గా క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జేపీఎస్‌లు చేస్తున్న సమ్మె బుధవారం 6వ రోజుకు చేరుకున్న సందర్భంగా టెంట్ క్రింద ట్విట్టర్ కార్యక్రమం ద్వారా వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో చేపట్టిన సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు సంవత్సరాల జేపీఎస్‌లను క్రమబద్ధీకరిస్తామని సియం కేసీఆర్ ఇచ్చిన హమీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సమ్మెలో జేపీఎస్‌లు క్రాంతి,సరిత,లలిత,వెంకటేశ్వర్లు,మంగిలాల్,కిరణ్,వెంకటేష్, సురేందర్, రాజేందర్, నరసింహారావు,కుమార్, కిషోర్,అనిల్, మహేష్ ఉన్నారు.



నష్టపోయిన రైతులకు రుణాలు రద్దు చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

పంటలు నష్టపోయిన రైతుల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బుర్క వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏఐకేఎంఎస్ ప్రతినిధి బందం బుధవారం మండలంలోని నీలంపల్లి, ఎదుల్లపల్లి, ఓటాయి, రేణ్యాతండా, గుండం పల్లి గ్రామాలలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను కలిసి పంటపొలాలను పరిశీలించివివరాలు సేకరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2023 మార్చి 16 నుండి ఇప్పటివరకు కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు సమగ్ర పంటల భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు.కౌలు, పోడు రైతులకు పంట నష్ట పరిహారంతో పాటు ప్రభుత్వ పథకాలు వర్తించేటట్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తడిసిన అన్ని రకాల ధాన్యాలను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. యాసంగి ధాన్యం చేతికోచ్చే సమయంలో పిఎసిఎస్ సొసైటీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం తో ఎక్కడ విక్రయించాలో తెల్వక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో ప్రభుత్వం స్పందించి సొసైటీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, జిల్లా నాయకులు ఈసం జగ్గారావు, ఉపాధ్యక్షులు జిట్టబోయిన రామచంద్రు, సహాయ కార్యదర్శి గజ్జి సోమయ్య, ఇష్టూ ఏరియా కార్యదర్శి వసునూరి రాజమల్లు, నాయకులు సిద్దబోయిన జీవన్, వల్లెపు సాంబరాజు, రామిరెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. బుధవారం జరిగిన మండల సభలో పలువురు ప్రజాప్రతినిధులు మండలంలో నెలకొని ఉన్న సమస్యలను మండల సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ మండలంలో లూజు లైన్ల సమస్య తీవ్రంగా ఉందని, విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయని, వాటిని పరిష్కరించేందుకు దృష్టి పెట్టాలని అన్నారు. గతంలో విద్యుత్ శాఖ అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినప్పటికీ పరిష్కరించలేదని అన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథతో సిసి రోడ్లను తవ్వి గుంతలు చేసి వదిలేసారని, వాటిని వెంటనే పూర్తి చేసి మరమ్మతు చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు తేమ లేకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళిత అభివృద్ధి ప్రణాళిక పేరుతో ఏడాది క్రితం దళిత కాలనీలో సమస్యలపై సర్వేలు చేశారని, అభివృద్ధి కోసం నివేదిక సమర్పించినప్పటికీ నేటి వరకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదని తిరుమలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్య మండల సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల సభ కార్యక్రమంలో ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్‌లతోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైద్య, వ్యక్తిగత అత్యవసర పరిస్థితుల కోసం క్రౌడ్ ఫండింగ్ను స్వీకరించిన వరంగల్

నవతెలంగాణ-వరంగల్

భారతదేశంలో అతిపెద్ద క్రౌడ్ ఫండింగ్ ప్లాట్ఫారమ్ మిలాప్.ఆర్గ్ ని ప్రజలు వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా సామాజిక, వ్యక్తిగత కారణాల కోసం నిధు లను సేకరించేందుకు విస్తృతంగా ఉపయోగిస్తు న్నారు. ఈసందర్భంగా మిలాప్ సహ వ్యవస్థాపకు డు అండ్ ప్రెసిడెంట్ అనోజ్ విశ్వనాథన్ మాట్లాడుతూ... నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఎన్ఎఫ్ హెచ్ఎస్-5) ప్రకారం కేవలం 41 శాతం కుటు ంబాలకు మాత్రమే ఆరోగ్య బీమా కింద కనీసం ఒక సభ్యుడు ఉన్నారన్నారు. తగిన బీమా కవరేజీతో క రీడా వైద్య బిల్లులు ఆర్థిక భారం కావచ్చన్నారు. ఈ నేపథ్యంలో ఆన్లైన్ క్రౌడ్ ఫండింగ్ అనేది సమర్థవంతమైన సాధనంగా నిరూపించబడింద న్నారు. ప్రజలు చివరి ప్రయత్నంగా క్రౌడ్ ఫండింగ్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఒక ప్లాట్ఫారమ్ విశ్వసనీయమైన, సురక్షితమైన వ్యవస్థగా మార్చ డానికి కృషి చేస్తూనే ఉంటామని ఆయన అన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని అమర్ సింగ్ తండాకు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జాటోత్ రామకోటి (60) గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వచ్చి బాధిత కుటుంబానికి పరామర్శించి పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సీనియర్ నాయకులు డాక్టర్ సోమేశ్వరరావు, సర్పంచులు అపావత్ సురేష్, శీలం లింగన్న, ఎంపీటీసీ సుజాత రాజేందర్, కిషన్, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని సొసైటీ సంఘం ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను బుధవారం మండలంలో సంఘం అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి, డీసీవో ఖుర్షీద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంను, మొక్కజొన్నలు నాణ్యతతో సెంటర్‌కు తీసుకవచ్చి అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రమేష్, ఎడీఏ లక్ష్మీ నారాయణ, ఏవో రాంజీ, ఎఈఓలు సురేష్, తేజేశ్వని, సంఘం డైరెక్టర్లు బండారి మల్లయ్య, వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారాంరెడ్డి, కసనబోయిన శ్రీనివాసు, చేరుకుపల్లి నాగమణి, నద్దునూరి యశోద, రైతు బంధు సమన్వయ సమితి కోశాధికారి రేఖ ఉప్పాలయ్య, రైతులు, హమాలి, సంఘం సీఈఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో జరిగిన పలు శుభకార్యాలలో బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. మండల పరిధిలోని గౌరారం వార్డు నెంబర్ దేవన బోయిన ఉపేందర్, మానస దంపతుల కవల పిల్లల అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంగ్యతండలో భానోత్ నరేష్, సుజాత దంపతుల, చొక్లాతండా గ్రామాలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ దంపతుల చిన్నారుల చెవులు కుట్టు కార్యక్రమాలలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగులు ఐలయ్య, సర్పంచ్ తాటి వెంకన్న, మండల నాయకులు జరుపుల శ్రీను, భానోత్ లక్ష్మణ్, దేవి వెంకన్న, ఇస్లావత్ వీరన్న, ధరావత్ శివాజీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వేసవి క్యాంపు ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

ఎనిమిది, తొమ్మిదవ తరగతి విద్యార్థులకు వేసవి క్యాంపును ఈనెల 6 వ తేదీన మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్ నందు ప్రారంభించడం జరుగుతుందని ఎంఈఓ ఫూల్‌చంద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులకు తెలియపరిచి విద్యార్థుల పేర్లు, ఊరి పేర్లు, ఫోన్ నెంబర్లతో లిస్ట్ వ్రాసి, వాటిని ముందుగా వాట్సాప్‌లో పంపించి, 6 వ తేదీన వారిని తీసికొని వచ్చి వారితో సహా హాజరు కావాలని, లిస్ట్ క్యాంపు ఇన్ ఛార్జ్ వి.లింగరాజు (9494319680) కు ఇవ్వాలని అన్నారు.ట్రైనింగ్ సమయం ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు. బోధన అంశాలు స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్, ఎథిక్స్ మాథ్స్, డ్రాయింగ్, పెయింటింగ్, గేమ్స్, యోగఒక పూట క్యాంపుగా నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజూ ప్రయాణ ఖర్చులు స్వంతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన 1990-91 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన తోటి మిత్రురాలు అందే బాలమని తండ్రి మృతి చెందగా దశదిన కర్మకాండల నిమిత్తం ఆ బ్యాచ్‌కి చెందిన తోటి విద్యార్థులు బుధవారం 22,516 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు అందే సుధాకర్,వెంకన్న ప్రసాద్, సోమన్న పెద్ద సోమన్న పాల్గొన్నారు.

బంజార గ్రామంలో ఘనంగా మేడే వేడుకలు



నవతెలంగాణ-గార్ల/డోర్నకల్

కార్మికుల హక్కులను కాల రాస్తున్న మోడీ ప్రభుత్వంపై రానున్న కాలంలో కార్మికులు తిరుగుబాటు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి దాసరి మల్లేశం అన్నారు.డోర్నకల్ మండలంలోని బంజార గ్రామంలో మేడే ఉత్సవాలలో భాగంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు గాడి పల్లి వెంకటదాసు చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ వేల మంది కార్మికుల బలిదానాల సాక్షి గా సాధించుకున్న కార్మిక హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వెలిబుచ్చారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని దేశంలో, రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. మేడే పోరాట స్ఫూర్తిగా కార్మికుల హక్కుల పరిరక్షణకు సిఐటియు ఆధ్వర్యంలో జరగనున్న పోరాటాలలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్ యూనియన్ నాయకులు కవితా, కార్మికుడు రమణయ్య, రైతు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి చేయూత : సీఈవో తాళ్లూరి లత

నవతెలంగాణ-పెద్దవంగర

పోషకాహారం మహిళల స్వయం ఉపాధికి చేయూతనందిస్తుందని లక్ష్యం సంస్థ సీఈవో తాళ్లూరి లత, చైర్మన్ శంకర్ అన్నారు. లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో చిరుధాన్యాలపై చిట్యాల, పెద్దవంగర, వడ్డెకొత్తపల్లి రైతు వేదికలో మహిళలకు మిల్లెట్, డ్రై ఫ్రూట్స్‌తో కూడిన ఆహార పదార్థాల తయారీ, వాటి ప్రాముఖ్యత, మార్కెటింగ్ వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఐఎమ్ఆర్ వ్యవసాయ క్షేత్రంలో 45 మందిని ఫీల్డ్ సందర్శన కోసం బుధవారం తీసుకెళ్ళారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ చిరుధాన్యాల ఆహార పదార్థాల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలపై మహిళలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. చిరుధాన్యాల్లో ప్రొటీన్స్ అధికంగా ఉంటాయని, జీర్ణశక్తిని పెంచడంతో పాటు గుండె సంబంధిత వ్యాధులు కూడా దరి చేరవని వివరించారు. ప్రజలు కూడా ఆరోగ్య పరిరక్షణ కోసం చిరుధాన్యాలను తీసుకోవాలని కోరారు. మిల్లెట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని, వీటిని ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధిని అందుపుచ్చుకొని, ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ







ఇంద్రయ్యకు నివాళులర్పించిన బొంపెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి
ఏటూరునాగారం సెకండ్ ఎస్సై ఇంద్రయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం ఎస్సై ఇంద్రయ్య స్వగ్రామం పలివెల్పులకు వెళ్లి అతని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సై కుటుంబసభ్యులను ఓదార్చిగా తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పర్వతగిరిలో ఏఎస్ఐగా ప్రజలకు మంచిసేవలందించిన ఇంద్రయ్య మృతి తీరని లోటన్నారు. కాగా ఇంద్రయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అతని వెంట కాంగ్రెస్ నాయకుడు దేవరకొండ ఐలేష్ ఉన్నారు.

చెరువు నీటిని వృథాగా వెళ్లగొడుతున్నారు

నవతెలంగాణ-ఆత్మకూర్
మండలంలోని అగ్రంపహాడ్ గ్రామంలోని శంభుని చెరువులోని నీటిని గుర్తుతెలియని వ్యక్తులు తూమ్ షట్టర్ తొలగించి నీటిని వధాగా బయటకు వెళ్లగొడుతున్నారని గ్రామస్తులు తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ శంభుని కుంట ఆయకట్టు రైతులు నీరు వృథాగా పోతుందని ఆత్మకూర్ తహశీల్దార్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గుర్తుతెలియని వ్యక్తులు రాత్రివేల తూముల షెటర్లు తీస్తున్నారని దీంతో ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా చెరువు నిండిన నీరంతా పంటలకు అందకుండా వధాగా బయటికి పోతుందని ఆయకట్టు ఎం.కట్టయ్య, కొమురయ్యసురేష్ రాజు, బాబు, కుమారస్వామి, శ్రీను, కమలాకర్ తదితర రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

టెంట్ కింద ట్విట్టర్‌తో జేపీఎస్‌ల నిరసన

నవతెలంగాణ-ఖానాపురం
రాష్ట్రంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కొనసాగుతున్న సమ్మె బుధవారంలో నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. శాంతియుత నిరసన సమ్మెలో భాగంగా వినూత్న పద్ధతిలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు టెంట్ కింద ట్విట్టర్ పేరుతో మంత్రి కేటీఆర్, ప్రభుత్వానికి తమ గోడును వెలబోసుకుంటూ ట్విట్ చేశారు. అనంతరం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు కాసుల రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి పథకాలు తెచ్చినప్పుడు గుర్తించిన ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కష్టాలలో ఉన్నప్పుడు గుర్తించలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో షేక్ అబేధా బేగం, బైరి సోనీ, చిట్టె హైమ, బత్తిని ఉష, భూక్య సుధాకర్, పోశాల యుగంధర్, అంబటి వరుణ్ కుమార్ తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కీర్తిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని నరసింహులపల్లె గ్రామంలో ప్రత్యూష రాజు వివాహ శుభకార్యం బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలోని మోరే మౌనిక రంజిత్‌ల కూతురు వర్షిత కర్ణ వేదిక కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆమె వెంట నరహరిశెట్టి రామకృష్ణ, ఎర్ర రాకేష్‌రెడ్డి, ఉప్పురాజు, నాగరాజు, విద్యాసాగర్, మురళి, చంద్రమౌళి, దేవరాజ్, పాషా, రమేష్ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-దుగ్గొండి
దుగ్గొండి మండలంలోని బొబ్బరొనిపల్లి గ్రామ దేవత (బొడ్రాయి), అభయాంజ నేయ స్వామి, పోచమ్మ, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై గ్రామ సర్పంచ్ శంకేశు శోభ కమలాకర్ సమక్షంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన శుద్ధపల్లి రాజిరెడ్డి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మతి చెందగా బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మతుడు భార్య అనసూయ, కుమారులు రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి జైపాల్ రెడ్డి లతోపాటు కుటుంబాన్ని పరామర్శించారు.ఎమ్మెల్యే రెంట జడ్పీ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్,ఆరెల్లి వీరేశం గౌడ్, ఆవాల రవీందర్ గౌడ్,సుద్దపల్లి రాజు, బొమ్మినేని సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

హనుమాన్ పూజలో మాజీ ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-దుగ్గొండి
మండలం వెంకటాపురం గ్రామంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఏరుకొండ కరుణాకర్ గౌడ్ తన స్వగహంలో హనుమాన్ పూజ కార్యక్రమం నిర్వహించగా బీజేపీ రాష్ట్రనాయకులు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొని హనుమాన్ మాల ధారణ స్వాములకు ఏర్పాటు చేసిన బిక్ష ప్రసాదం రేవూరి చేతుల మీదుగా ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, అధికార ప్రతినిధి దేవేందర్‌గౌడ్, మండల కార్యదర్శి ప్రభాకర్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి పెంచాల సతీష్, భజన మండలి అధ్యక్షులు పొగాకు సీతారాములు, శక్తి కింద ఇంచార్జి నల్ల రవి, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని రమేష్, మండల కార్యదర్శి పొగాకు దేవేందర్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి



నవతెలంగాణ-దామెర
మండలంలోని ఓగు లాపూర్ ఎస్‌బీఐటి 163 నేషనల్ హైవే పైన గుర్తుతెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి చెందినట్లు ఎస్సై బి.రాజేందర్ తెలిపారు. వివరాలు తెలిసినచో దామెర పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన కోరారు.

నాంచారమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ
ములుగు జిల్లా రామాంజపురంలో ఈనెల 5న జరిగే ఎరుకల నాంచారమ్మ జాతర గోడపత్రికను బుధవారం ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో కాశిబుగ్గలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 19వ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ మాట్లాడుతూ రామాంజపురంలో జరిగే నాంచారమ్మ జాతరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా నాయకులు పల్లకొండ ప్రభాకర్, పల్లకొండ హరి, ఓని సదానందం, మానుపాటి రమేష్, పులిచెరు సురేష్, దుగ్యాల రామరాజు, కంప శ్రీను, కంప రాజు, సాయిలు, పూర్ణ చందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మంగ్యా, వాల్యా తండాల్లో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి
మండలంలోని మంగ్యా,వాల్యా తండాల్లో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు నేతావత్ రమేష్, ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వడగాండ్ల వానలకు పంటనష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడంఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాతోత్ శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ సరోజన, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, యూత్ అధ్యక్షులు ఉడుతల కష్ణ, కర్ర శ్రీనివాస్, బోట్ల వెంకటేశ్వర్లు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి
మండలంలోని చింతనెక్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని భట్టు తండాలో బుధవారం దుర్గమ్మ గుడి నిర్మాణానికి సర్పంచ్ గటిక సుష్మ మహేష్ ముగ్గు పోసి భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యులు కౌసల్య, నల్లపు రాములు, భట్టు యాకూబ్, భట్టు రాజు, సురేష్, సంపత్, రాములు భట్టునర్సింహులు, తిరుపతి తండ వాసులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నేతకు నివాళి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
వరంగల్ నగరంలోని హన్మకొండ గుడిబండల్ సీనియర్ కాంగ్రెస్ నేత గరిగె వెంకటస్వామి కుటుంబాన్ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం మృతి చెందిన వెంకటస్వామి కుటుంబ సభ్యులను నాయిని రాజేందర్ రెడ్డి పరామ ర్శించి చిత్రపటానికి నివాళలు అర్పించారు. బుధవారం జరిగిన అంత్యక్రియల్లో నల్లబెల్లి జెడ్పీటీసీ పెద్ది స్వప్న పలువురిని పరామర్శించి నేను ఉన్నాననే ధైర్యం కల్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

'బలగం' మొగిలయ్యకు దళితబంధు మంజూరు

ప్రత్యేక ఉత్తర్వుల పత్రాన్ని దంపతులకు అందజేసి ఎమ్మెల్యే పెద్ది సన్మానం



నవతెలంగాణ-నర్సంపేట
బలగం సినిమా నటుడు, గాయకుడు పస్తం మొగిలయ్యకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం మంజూరు చేసింది. ఇటీవల ప్రేక్షకులు విశేష ఆదరణ చూరగొన్న 'బలగం' సినిమాలో కుటుంబ సభ్యుల ఆత్మీయతను చాటి చెప్పిన భావోద్వేగాన్ని పంచినపాటలు పాడిన మొగిళిలయ్య దంపతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రత్యేకఉత్తర్వుల ద్వారా దళిత బంధు పథకం మంజూరు చేయించారు. నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన మొగిలయ్య బుడుగజంగాల సామాజిక తరగతికి చెందిన వాడు. వంశ పారంపర్యంగా కళాకారుడి వృత్తిని నమ్ముకొని ఇతని కుటుంబం జీవనం సాగిస్తుంది. బలగం సినిమాలో కుటుంబ బంధాలను ప్రతిబింబించేలా పాడిన పాట లక్షలాది మంది ప్రేక్షకులను హత్తుకొంది.తన కల ద్వారా ప్రతిభను చాటిన మొగిలయ్య కొద్దిరోజులుగా కిడ్నీ వ్యాదితో బాధపడుతూ అస్వస్థతకు గురైయ్యాడు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించి మొగిలయ్యను నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స అందించడానికి కృషి చేశారు.

ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న మొగిలయ్య కుటుంబానికి చేయుతనిచ్చేందుకు రాష్ట్ర ఉన్నతాధికారల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా దళిత బంధు పథకం కింద యూనిట్‌ను మంజూరు చేయించారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో మొగిలయ్య దంపతులను శాలువతో సన్మానించి మంజూరు ఎత్రాన్ని అందజేశారు. మొగిలయ్య ఆరోగ్యం మెరుగుపడి త్వరలోనే కోలుకొని మరిన్ని ఉత్తేజపర్చే పాటలకు జీవం పోయాలని ఆకాంక్షించారు. ప్రత్యేక చొరవతో చికిత్స అందించడంతో పాటు 'దళితబంధు పథకం' మంజూరు చేయడం పట్ల మొగిలయ్య దంపతులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

ప్రభుత్వ భూముల్లో 'రియల్' వ్యాపారాన్ని నిలిపివేయాలి



నవతెలంగాణ-నర్సంపేట
ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిలిపివేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 813లోని 173 ఎకరాల ప్రభుత్వ భూమి పరిధిలోని కాకతీయ నగర్‌లో ఫుడ్ ప్రాసిసెంగ్ పరిశ్రమలకు 40 ఎకరాల భూమిని కేటాయిస్తున్న రాష్ట్ర మంత్రి కేటీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారన్నారు. నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. ఇదే భూమిలో యధేశ్చగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా రెవిన్యూ అధికారులకు కానరాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్లాట్ అమ్మకాలకు హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్నా అధికారులు అడ్డుకోకపోవడంలో ఔచిత్యమేంటని ప్రశ్నించారు. వెంటనే కోట్ల విలువ చేయనున్న ఇట్టి ప్రభుత్వ భూమిని రక్షించడానికి పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

పేదలు గుడిసెలు వేసుకొంటే మాత్రం తొలగించే వరకు దాడులు చేపట్టి బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ భూమి చుట్టు హద్దులు ఏర్పాటు చేసి బోర్డులను అమర్చాలన్నారు. లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచిపెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుజ్జుల ఉమా, పట్టణ కమిటి సభ్యులు గడ్డమీద బాలకృష్ణ, పట్టణ నాయకులు ఇప్ప సతీష్, కలకోటి అనిల్, జగన్నాధం, కార్తిక్, గణిపాక విలియంకేరి, నిమ్మలబోయిన రమేష్, తెలుకపల్లి లక్ష్మీనారాయణ , పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల మద్దతు మీకే



నవతెలంగాణ-ఆత్మకూర్
రాష్ట్ర రైతు రుణ విమోచన కమిటీ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లను ఆత్మకూరు మండల తెలంగాణ ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హనుమకొండలోని నాగుర్ల నివాసంలో మండలానికి చెందిన మైనార్టీసెల్ జిల్లా నాయకులు మహ్మద్ బాబుమియా ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు లక్కర్సు లింగమూర్తి,గణపతి,లక్ష్మారెడ్డితో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి మామద్దతు మీకే ఉంటుందని ఉద్యమకారులందరూ ఎమ్మెల్యేగా మిమ్మల్ని గెలిపించుకోవాలని పట్టుదలతో ఉన్నారని మహ్మద్ బాబుమియా నాగుర్ల వెంకటేశ్వర్లకు వివరించారు. 20 ఏళ్లుగా తెలంగాణ స్వరాష్ట్రం కొరకు, అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మీతోటే తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని నాగుర్ల వెంకటేశ్వర్లకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే ఉద్యమకారుల అందరం లక్ష్యంగా పెట్టుకున్నామని మహమ్మద్ బాబుమియా నాగుర్లకు తెలిపగా మీ అందరికీ అండుబాటులో ఉండి సేవలందిస్తానని నాగుర్ల వెంకటేశ్వర్లు భరోసానిచ్చారని అన్నారు. కలిసిన వారిలో ఆటో యూనియన్ నాయకులు రాజయ్య,తోట గణపతి తొ పాటు 40నాయకులు ఉన్నారు.

కేసీఆర్, పెద్ది చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన గౌడ కులస్తులు



నవతెలంగాణ-నల్లబెల్లి
తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కల్లుగీత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గౌడ కులస్తులు కెసిఆర్, పెద్ది చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంలోని క్రాస్ నేషనల్ హైవేపై మండలంలోని గౌడ కులస్తులు బుధవారం పెద్ద ఎత్తున చేరి నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం కషి చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని కొనియాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మం డలంలోని గౌడ కుటుంబాల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సట్ల శ్రీనివాస్, తిప్పని లింగమూర్తి, రవీందర్, తోటకూరి దేవేందర్, సూర్యనారాయణ, కష్ణ, సురేష్, సమ్మయ్య, రాజకుమార్, చక్రపాణి, గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఛలో బుద్ధవనం కార్ ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ
రేపు గౌతమ బుద్ధుడి 2569వ జయంతిని పురస్కరించుకొని భారతీయ బౌద్ధ మహాసభ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్‌ర్యాలీ విజయవంతం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ మరియు ఆల్ ఇండియా అంబేద్కర్‌యువజన సంఘం పిలుపునిచ్చింది. బుధవారం వరంగల్ ప్రెస్‌క్లబ్లో వారు మాట్లాడుతూ రేపు హైదరాబాదులోని బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం దగ్గర నుండి 200 కార్లతో నాగార్జునసాగర్ లోని బుద్ధ విహార వరకు ర్యాలీ కొనసాగుతుందని ఈ ర్యాలీలో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి ఎనిమిది కార్లతో ఉదయము 4.30 నిమిషాలకు హనుమకొండలోని బీఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకుని అక్కడ జరిగే కారుర్యాలీలో పాల్గొంటామని తర్వాత గౌతమ బుద్ధుడు చూపించిన శాంతి మార్గమే శరణ్యమని ప్రపంచమంతా కూడా బుద్ధుని మార్గంలో నడుస్తున్నారని అతని ఆశయాలకు అండగా భారతీయ బౌద్ధ మహాసభ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పనిచేస్తుందని అన్నారు.

ఈ సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క సుదర్శన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అంబేద్కర్, రవి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కష్ణస్వామి, డాక్టర్ కొంగర జగన్, పాల రవికుమార్,బండ సుధాకర్, వెంకటస్వామి, జెట్టి ప్రవీణ్ ,సింగారపు వేణు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటన బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన సీపీ



నవతెలంగాణ-వరంగల్
రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్ ఈ నెల 5వ తేదిన హనుమకొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఎర్రగట్టు కిట్స్ కళాశాలలోని మైదానంలో హెలికాప్టర్లో దిగుతుండంతో మైదానంలో హెలిప్యాడ్ నిర్మాణం పనులు, ఇక్కడ చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లతోపాటు, బారీకేడ్ల నిర్మాణం మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసారు. బీఆర్ఎస్ కార్యాలయం, హంటర్‌రోడ్డులోని సైన్స్‌సెంటర్ ప్రారంభోత్సం, తర్వాత నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేస్తుండంతోపాటు, చివరగా సెయింట్ గాబ్రియెల్స్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకుఏర్పాటు చేయనున్న పోలీ స్ బందోబస్తు ఏర్పాట్లును పోలీస్ కమిషనర్ పర్యవేక్షించడంతో పాటు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు. అలాగే మంత్రి పర్యటన ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు గురికాకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలు పోలీస్‌కమిషనర్ ట్రాఫిక్ ఏసిపికి వివరించారు.

ఈ బందోబస్తు ఏర్పాట్ల పరిశీలనలో సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఎ.బారీ, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసిపిలు తిరుమల్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ మధుసూధన్, నాగయ్య, ఇన్‌స్పెక్టర్లు సూఖార్, రాజు, శ్రీనివాస్, సతీష్, ఆర్.ఐ భాస్కర్ పాల్గొన్నారు.

మార్క్ఫెడ్ కొనుగోళ్లతో

మొక్కజొన్న రైతులకు మద్దతు ధర

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట
మార్క్ఫెడ్ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం వ్యవసాయ గ్రీన్ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల అకాల వడండ్ల వానలకు మొక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయన్నారు. సీఎం కేసీఆర్ పర్యటించి రైతులను పరామర్శించారని, ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం ప్రకటించారని గుర్తు చేశారు. మొక్కజొన్న రైతులు మరింతగా నష్టపోకూడదని మార్క్ఫెడ్ ద్వారా మక్కలను కొనుగోలు చేయడానికి ఆదేశించారని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి ఆదుకోవడానికి రూ.1962 మద్దతు ధరను కేటాయిస్తున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసుందన్నారు. రైతులు దళారులకు అప్పగించి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి ప్రసాదరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్ రెడ్డి, సీఈవో మధు, మార్క్ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.



ఈతకు వెళ్లి యువకుడి మృతి



నవతెలంగాణ-పరకాల
స్నేహితులతో కలిసి పట్టణంలోని చలివాగులో ఈతకు వెళ్లి నేరెళ్ల అఖిల్(16) మృతి చెందినట్లు బుధవారం ఎస్సై ప్రశాంత్‌బాబు తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి పట్టణానికి చెందిన నేరేళ్ల అఖిల్ తన తల్లి రజిత కలిసి సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీకి వెళ్లాడు తల్లి ఓపెన్ టెన్త్ పరీక్ష రాసి బయటికి వచ్చిన రజిత తన కొడుకును వెతకగా ఎక్కడ కనిపిం చకపోవడంతో ఇంటికి చేరుకొని తన భర్త సుధాకర్‌తో కలిసి పట్టణంలోని బంధువుల ఇండ్లతోపాటు పలుచోట్ల వెతకడంతో ఆచూకీ ఎక్కడ దొరకకపోవడంతో మంగళవారం తన కొడుకు అఖిల్ కనిపించట్లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బుధవారం పలుచోట్ల గాలించగా పట్టణంలోని చలివాగులో మృతి చెందినట్లు తెలవడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆరా తీయగా తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి గల్లంతయి మృతి చెందినట్లు సమాచారం .దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్లపై ధాన్యం పోస్తే కేసులు తప్పవు



నవతెలంగాణ-పర్వతగిరి
రైతులు రోడ్లపై ధాన్యం పోస్తే కేసులు తప్పవని తహసిల్దార్ కోమి ఆజ్మీరా, ఎస్సై డి.దేవేందర్ తెలిపారు. మండలంలోని అన్నారం షరీఫ్, పెద్దతండా, సీత్య తండా, మోత్యతండా, కల్లెడ గ్రామాల్లోని రోడ్లపై ధాన్యం పోసిన రైతులకు పోలీస్, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై పోసిన దాన్ని తక్షణమే తొలగించాలని లేనిపక్షంలో కేసులు నమోదుచేయాల్సి వస్తుందని రైతులను హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం పెట్టడం వల్ల ప్రమాదాలు చేసుకుంటున్నాయి. దీంతో పాటు వాహనదారులకు ప్రయాణాలు ఇబ్బందిగా మారాయని రైతులు రోడ్లపై ధాన్యం పోయడం కానీ, పోసిన ధాన్యాన్ని తొలగించాలని ఆదేశించారు.

కంటివెలుగు ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-ఆత్మకూర్
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు ప్రథకం ఎందరో నిరుపేద ప్రజలకు ఉపయోగ పడుతుందని సర్పంచ్ మాదాసి రజిత-రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో కంటివెలుగు కేంద్రాన్ని సర్పంచ్ మదాసిరజిత-రమేష్ ప్రారంభించి మాట్లాడారు.రోగులకు వైద్య సేవలు అందించి కంటి అద్దాలు,మందులను అందిస్తున్నారని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని..కంటివెలుగు పథకం నిరుపేదలకు వరంలాంటిదని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి ప్రియ, సూపర్వైజర్ నర్మద, ఏఎన్ఎం సరిత, వార్డు సభ్యులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి
మండల కేంద్రం లోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హార్టికల్చర్ డిడి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు.ఆయిల్ ఫామ్ సాగు పై రైతులు తగిన మెళుకువలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు,సరియైన సమయంలో సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలి అని, రసాయన,క్రిమి సంహారక మందులు అధికంగా వాడకుండా శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని చెప్పారు. అలాగే నీటికొరత లేకుండా ఎప్పటికప్పుడు మొక్కలకు నీరు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాం చరణ్ ఆయిల్ ఇండస్ట్రీ స్ జనరల్ మేనేజర్ సతీష్, వర్ధన్నపేట హార్టికల్చర్ ఆఫీసర్ సుస్మిత రైతులు పాల్గొన్నారు.

మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి
మండలం లోని అన్నారం షరీఫ్ లో ప్రభుత్వం మహిళా సంఘాల కోసం నూతనంగా మంజూరు చేసిన క్రమం లో గ్రామం లో బుధవారం ఎంపీపీ లునావత్ కమల భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్, గ్రామ సర్పంచ్ యశోద, గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర యాకయ్య, గ్రామ పార్టీ కార్యదర్శి గొడుగు యాకుబ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు జడల కష్ణ, మండల స్థాయి అధికారులు, వార్డు సభ్యులు,మహిళ సంఘాల లీడర్లు,సభ్యులు, మహిళలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



నవతెలంగాణ-శాయంపేట
మండల కేంద్రానికి చెందిన దుంపల రజిత రాజిరెడ్డి కుమారుడు వరుణ్ రెడ్డి నందిత వివాహ వేడుక బుధవారం పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ ఛైర్మన్ మారపల్లి నందం, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు మోహన్, కరణ్ బాబు, పాపయ్య పాల్గొన్నారు.

ఎంపీడీవో, సర్పంచ్‌కు సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి
మండలంలోని మంగ్యతండా పంచాయతీలో కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో అమత్ సరోవ ర్ పథకం ద్వారా ఒక నీటికుంటను త్రవ్వి,ప్రధాని మోడీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌లో ఢిల్లీలో పాల్గొని వచ్చిన సర్పంచ్ ఈర్యనాయక్, యంపీడీఓ సంతోష్‌కుమార్‌లను బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కమల, వైస్ యంపీపీ రాజేశ్వరరావు, జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, యంపీటీసీ మాడుగుల రాజు,సర్పంచ్ లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇస్లావత్ తండాలో చేతి పంపుల మరమ్మతు

నవతెలంగాణ-పర్వతగిరి
మండలం లోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లబోడు తండా, మూడు తండా, ఇస్లావత్ తండా లో బుధవారం సర్పంచ్ రమేష్ చేతి పంపుల మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ కాలం మంచినీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నయంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీర్యా. నాయక్, మెకానిక్ చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-వర్ధన్నపేట
రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వర్ధన్నపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన గొర్ల వినోద్‌రెడ్డి (68) బుధవారం తన ద్విచక్ర వాహనం హెూండా యాక్టివాపై సొంత పనిపై మండలంలోని డిసి తండాకు వెళ్లి తిరిగి వర్ధన్నపేట కు వస్తున్న క్రమంలో వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ సమీపంలో మండలంలోని భవానికుంటతండకు చెందిన యువకులు స్పెండర్ ప్లస్ వాహనంపై అతివేగముగా వర్ధన్నపేటకు వస్తూ వినోద్ రెడ్డి యాక్టివా వాహనం ను వెనక నుండి వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలో వ్యక్తులు 108వాహనం ద్వారా గాయపడిన యువకులను వినోద్ రెడ్డిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా వినోద్ రెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు మృతుడి భార్య గొర్ల పాపులమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

అర్హతలు పెంచుకోవాలి : కేయూ వీసీ

నవతెలంగాణ-కేయూ క్యాంపస్
కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా కళాశాల ఒప్పంద అధ్యాపకురాలు జి.మధుశ్రీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో 'కంట్రోలింగ్ ఐపీ ఫాల్సిఫైయింగ్ యూసింగ్ రియాలిస్టిక్ సిమ్యూలేషన్' అనే అంశంలో విభాగ ఆచార్యులు ఆచార్య సివి గురురావు పర్యవేక్షణలో డాక్టోరేట్ పొందిన సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు అభినందించారు, పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది,పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ జి మధుశ్రీ ని అబినందించారు.



విస్తృత ప్రచారాలతోనే ప్రమాదాల నివారణ

డీఈ లక్ష్మీనారాయణ రెడ్డి

నవతెలంగాణ-లింగాలగణపురం

విద్యుత్ ప్రమాదాలపై విస్తృతస్థాయిలో ప్రచారాలు చేయడం వల్లనే ప్రమాదాల నివారించ వచ్చని విద్యుత్ జనగామ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు లింగాలఘణపూర్ సెక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యం పరచాలని అవగాహన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు విద్యుత్ వినియోగం ఎక్కువగా పెరిగిందని దానిని పొదుపుగా వాడుకునేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు విద్యుత్ ప్రమాదాల పట్ల అధికారులు ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు విద్యుత్ పై అవగాహన ఉన్నప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చని పొదుపుగా వాడుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం.బాల గంగాధర్ తిలక్, ఏఈలు టి.శంకరయ్య, పి.సుధాకర్, రాజవర్ధన్ రెడ్డి, సబ్ ఇంజనీర్స్ బి.ఝాన్సీ, బి.సోనియా ఆపరేషన్, దేవరుప్పుల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న స్టాఫ్ అందరు, రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసం నందు బుధవారం శాసన సభ్యులు తాటికొండ రాజయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, మండల అధికార ప్రతినిధి బోయిని రాజు మండల పార్టీ ప్రస్తుత వ్యవహారాల పై చర్చించారు. భవిష్యత్తులో ఎన్నికలకు కార్యకర్తలను కార్యోన్ముఖలను చేయాలని సూచించారు.వారితో పాటుగా ఎంపీటీసీ తీగల సిద్ధు, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, రాష్ట్ర నాయకులు కొత్తకొండ గంగాధర్ ఉన్నారు .

ఆలయ అభివృద్ధికి సహకారాన్ని అందిస్తా

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

ఆలయ అభివృద్ధికి సహకారాన్ని అందిస్తానని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవలయంలో దుర్గామాత ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ కనకదుర్గ అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్స వ విగ్రహంతో గ్రామపుర వీధులలో ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరై కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కడియంశ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ముదిరాజుల కోరిక మేరకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ. 10 లక్షల మంజూరీ చేస్తున్నట్లు ప్రకటించారు. కనకదుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. 50వేల రూపాయలు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, ఐలోని సుధాకర్, పొన్నం శ్రీనివాస్, బుస్స మల్లేశం, నీల గట్టయ్య, కట్ల సదానందం, చల్ల రాజిరెడ్డి, రొయ్యల కనకయ్య, మారపాక నాగరాజు,సానాది రాజు, పండుగ రాజేశ్వర్, బుచ్చయ్య,ఐలోని రాజు,దేశిని సతీష్, పోకలనారాయణ, రూప్ల నాయక్, సంజీవ, రాజు, శ్రీనివాస్, రాములు, అర్చకులు జీడికంటి వరుణా చార్యులు, సౌమిత్రి లక్ష్మణ చార్యులు,సౌమితి రామాచార్యులు,ఆరుట్ల మణిదీ పాచార్యులు,ఆరుట్ల ఫనిరాజా చార్యులు,వార్డు సభ్యు లు,శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయధర్మకర్తలు, కులసం ఘాల పెద్ద మనుషులు, గ్రామ పెద్దలు, యూత్ నాయ కులు, గ్రామ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి

నిధుల మంజూరు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని ఏడు ఆరోగ్య ఉప కేంద్రాల స్వంత భవన నిర్మాణానికి బుధవారం నిధులు మంజూరు కావడం పై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జీడికల్, లింగాలఘనపురం,సిరిపురం,వనపర్తి,వడ్డిచర్ల, నవాబు పేట, చీటూరు, కళ్లెం గ్రామాల్లో ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రాల స్వంత భవనాల నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే రాజయ్య సహకారంతో నిధులు విడుదల చేశారు.

బొల్లెపల్లిలో పట్టపగలే

పలు ఇండ్లలో చోరీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బోల్లపల్లి గ్రామంలో బుధవారం రోజున చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వారు నర్సంపేటలో వివాహానికి హాజరు కాగా ఇదే అదునుగా భావించిన దొంగలు ఐదు ఇళ్లలో వరుసగా చోరీ చేశారు. తాళాలు తలుపులు పగలగొట్టి బీరువాలలో ఉన్న నగదు, నాలుగు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు.గోపు వెంకటరెడ్డి ఇంట్లో11 వేల రూపాయలు, రెండు తులాల చైన్, గోపు ఉపేందర్ రెడ్డి ఇంట్లో రెండు తులాల చంద్ర హారం, తంగళ్ళపల్లి లలిత ఇంట్లో 8వేల నగదు, కంది యాకూబ్ రెడ్డి ఇంట్లో వెయ్యి రూపాయలు, చాడ నారాయణరెడ్డి ఇంట్లో 15వేల నగదు పొంగలించికెళ్లారు సమాచారం తెలుసుకున్న పోలీసులు సిఐ యాసిన్ ,ఎస్ఐ రాణా ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఫింగర్ ప్రింట్స్ సేకరించారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.



సీఎం కేసీఆర్ చిత్ర పటానికి

క్షీరాభిషేకం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రమైన గ్రామంలో, స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు బోయిని ఆలియాస్ వరంగల్ మల్లేశం ఆధ్వర్యంలో గౌడ సంఘ భవనంలో సమావేశమై , గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న గీతన్న తక్షణ బీమాపై గౌడ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘ ఉపసర్పంచ్ పులకరం స్వామి, కార్యదర్శి బెజ్జం చంద్రయ్య, కుల పెద్దలు ఎడ్ల రాజు, బెజ్జం చిన్న ఎల్లయ్య,బెజ్జం ఆంజనేయులు, ఆకుల చిన్న నరసింహులు, సందుల అంజయ్య, డాక్టర్ ఆంజనేయులు,ఎడ్ల శీను,బెజ్జం శ్రీశైలం, గంగాదేవి వెంకటేశం,ఆకుల లక్ష్మయ్య, గంగాదేవి నరసింహులు,గౌడ యువకులు బోయిన శ్రీనివాస్, దిల్ యాకు, బోయిని యాకయ్య, ఎడ్ల వసంత్, బెజ్జం అశోక్ తదితరులు పాల్గొన్నారు.









భూగర్భంలో ఇటిక గోడలు..

బర్మా దేశంలో అనిపించిన మట్టి ముద్ద నమూనా

శ్రీలంక వర్మ దేశాలతో వాణిజ్య వ్యాపారాలతో సంబంధం

రెడ్డి రత్నాకర్ రెడ్డి ఔత్సాహిక పురావస్తు చరిత్ర పరిశోధకుడు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని గజగిరి గుట్ట దిగువన పాటిగడ్డ మట్టిదిబ్బల కింద శాతవాహన కాలం నాటి ఇటుక గోడలను గుర్తించారు. ఈ సందర్భంగా రెడ్డి రత్నాకర్ రెడ్డి ఔత్సాహిక పురావస్తు చరిత్ర పరుషోదకుడు మాట్లాడుతూ ఇటుక గోడల వరుస వెలుగు చూడడంతో ఇక్కడికి వచ్చి పరిశీలించగా ఈ ఇటుక గోడకు దిగువన చేతిలో ఇమిడి పరిమాణంలో ఉన్న రాళ్లను పేర్చారని ఆ తర్వాత ఇక్కడ పేర్చి గోడను నిర్మించారన్నారు. ఉపరితలంలో ఆ తరం నాటి బౌద్ధ స్తూప నిర్మాణానికి సంబంధించిన శిలలు సున్నపురాయి కనిపించాయన్నారు.ఇటుక గోడల నిర్మాణం కనిపించడం తెలంగాణలో అరుదుగానే చెప్పాలీ శాతవాహనుల కాలంనాటి మట్టితో తయారు చేసిన టైల్స్ అధిక సంఖ్యలో కనబడుతున్నాయి అన్నారు. గజగిరిగుట్టపై బౌద్ధ స్తూపం ఉందన్నారు. స్తూపం చుట్టూ కొండవాలు అంచున బిక్షకులు పడిపోకుండా ఉండడానికి రాతివరస ఉందన్నారు.ఈ ఆనవాళ్ళతో మనకు బర్మా శ్రీలంక లతో వ్యాపార సంబంధాలు ఉండేవని చెప్పవచ్చు అన్నారు.

సీసీ రోడ్డు పోయకుండా వదిలేశారు

ప్రమాదంలో పలువురికి గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

వాహనాలు, జనసంచారంతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో సిసి రోడ్డు పోయకుండా వదిలేశారు. మండలంలోని శాతాపురంలో పీఎం జిఎస్వై పథకంలో గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పాఠశాల వద్ద సిసి రోడ్డు పోయకుండానే వదిలేయడంతో ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న పలువురికి గాయాలయ్యాయి. రోడ్డు బాగుందని వాహనదారుడు ఒక్కసారిగా రావడంతో అదుపుతప్పి పడిపోయారని తెలిపారు. గ్రామానికి ప్రవేశంలోనే రోడ్డు పోయకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వాహనదారులు కోరుచున్నారు.



సంక్షిప్త వార్తలు............



గెల్లు శ్రీనివాస్‌ను కలిసిన అట్టెం రమేష్

నవతెలంగాణ -మహాముత్తారం

నూతనంగా ఎన్నికైన తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌ను బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అట్టెం రమేష్ ముదిరాజ్ కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఇద్దరు కలిసి పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో ఉద్యమకారులకు ఇంకా అవకాశాలు వస్తాయని అన్నారు. విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన తోటి ఉద్యమకారులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రమేష్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని బలోపేతం చేయాలని సూచించినట్లు సమాచారం. మంథని నియోజకవర్గంలో పార్టీ ప్రతి కదలిక అధిష్టానం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

రైతు భిమాకు సమానంగా గీతాబీమా వర్తింపచేయాలి

కేజీ కేఎస్ జిల్లా కన్వీనర్ బత్తి శంకర్ గౌడ్

నవతెలంగాణ-గణపురం

రైతు భీమా లాగా గీత కార్మికులకు గీత భీమా వర్తింప చేయాలని కేజీకెఎస్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ బత్తిని శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు ఎలా చనిపోయిన రైతు భీమా వర్తిస్తుందని, కానీ గీత కార్మికుడు కేవలం చెట్టు మీద నుండి పడి చనిపోతే వచ్చే భీమా రైతు భీమ తో సమానం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఐడి కార్డు ఉన్న ప్రతి గీత కార్మికుడు సహజ మరణం పొందినా రైతు భీమాకు సమానంగా గీతబీమా ప్రవేశ పెట్టాలన్నారు. గీత కార్మికులకు గీతన్నబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు

పంచాయతీ కార్యదర్శులను- పర్మినెంట్ చేయాలి : యువైఏప్ఐ

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల నుండి పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బారత సమైక్య యువజన (యువైఏప్ఐ) అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ సంఘీభావం తెలుపుతున్న బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరి కాలం పూర్తి అయినందున వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఖాతాలో నుండి గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శి, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు.నాలుగు సంవత్సరాల ప్రొబేషనరి కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలన్నారు. విధినిర్వాహణలో మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలలో ఒకరికి కారుణ్య నియామకాలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉదయం 07గంటలకే గ్రామాల్లో తిరుగుతూ సమస్యలు గుర్తించి పై అధికారులకు నివేదికలు సమర్పించేది కార్యదర్శులే కాబట్టి వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిశీలించి ప్రభుత్వం వారికి న్యాయం చేయాలన్నారు.నిరవధిక సమ్మె చేస్తున్న కార్యదర్శులకు సంఘీభావం తెలుపుతూ యువైఏప్ఐ ఆధ్వర్యంలో విడుదల చేసిన ప్రకటన లో పేర్కొన్నారు.

లక్కీ డీప్ ద్వారా గిరిజన విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మహాదేవపూర్

వచ్చే 2023 24 విద్యా సంవత్సరానికి గాను ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్యనందించే క్రమంలో భాగంగా ఒకటవ తరగతి ప్రవేశానికి లక్కీ డిప్ ద్వారా గిరిజన విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు ఐటీడీఏ ఏటూరునాగారం డిప్యూటీ డైరెక్టర్.దేశి రామ్ బుధవారం ప్రకటనలో వెల్లడించారు. గిరిజనాభివృద్ధి కార్యాలయం ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జిల్లాకు ఆరుగురు ముగ్గురు విద్యార్థులు, ముగ్గురు విద్యార్థినుల చొప్పున ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి కలవారు ఈనెల 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు సమర్పించుకోవాలని తెలిపారు. దీనికి సంబంధించి ఆరవ తేదీన లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు అర్హత కలిగి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాదులోని బేగంపేట్, రామంతాపూర్ పబ్లిక్ పాఠశాలల లో ప్రవేశం కల్పిస్తామన్నారు.

నేడు వయో వృద్దుల సంక్షేమం చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వయో వద్దుల సంక్షేమము-చట్టాలపై అవగాహన సమావేశం ఎంపీపీ కావటి.రజిత అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు హాజరు కావాలన్నారు..

పారిశుద్ధ్య కార్మికులకు రూ.వెయ్యి పెంపు

జూన్ నుంచే అమలు

మండలంలో 72 మంది కార్మికులకు లబ్ధి

నవతెలంగాణ-మల్హర్‌రావు

పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.వెయ్యి పెంచుతున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జిల్లాలో 678, మండలంలో 72 మంది కార్మికులకు లబ్ధి చేకూరనుంది. మండలంలో మొత్తం 15 గ్రామపంచాతీలు ఉండగా, ఇందులో 72మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. వీరికి ప్రస్తుతం ఇచ్చే వేతనం నెలకు రూ.8,500 కాగా, ప్రభుత్వ ప్రకటనతో వచ్చె నెల జూన్ నుంచి రూ.9,500 రానుంది. 2019 జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్మికులను గ్రామాల్లో నియమించారు. 500 జనాభాకు ఒక కార్మికుడుని తీసుకున్నారు. ఇందులో భాగంగా 500 జనాభా దాటితే ఇద్దరిని నియమించారు. అంటే 550 మంది జనాభా ఉన్న ఇద్దరు కార్మిలకు అవకాశం లభించింది. రెండవసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రతి జీపికి ఒక ట్రాక్టర్, ట్రాలీ, నీటి సరఫరాకు నీటి ట్యాంకర్ అందుబాటులో వచ్చాయి.



పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ చెత్త సేకరణతోపాటు నీటి సరఫరా, గ్రామంలో విద్యుత్ ద్విపాలు, ఆపరేటింగ్, పన్ను వసూలు, పల్లెప్రకతి వణాల్లో చెట్లకు నీరు పెట్టడం పల్లెప్రగతిలో భాగంగా పలు కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది.

పరిశుభ్రంగా...



ప్రతిరోజూ తడి, పొడి చెత్త సేకరణతో పల్లెలన్నీ పరిశుభ్రంగా తయారవుతున్నాయి. సేకరించిన చెత్తను వర్మీ కంపోస్టుగా తయారు చేసి పల్లెప్రకృతి వణాల్లో వినియోగిస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య సమస్యలు తొలగిపోయి పల్లెలన్నీ పచ్చదనంతో పరుచుకున్నాయి. ఈగలు, దోమల బెడద తగ్గిపోయి సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయి.

రామప్ప క్వార్టర్స్ కేవలం కార్మికులకే ఇవ్వాలి : ఐఎన్టియుసి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ జిల్లా కేంద్రంలో సింగరేణి యాజమాన్యం నూతనంగా నిర్మించిన రామప్ప కాలనీ క్వార్టర్స్ కేవలం సింగరేణి కార్మికులకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో జీఎం శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి రామప్ప కాలనీలో ఉన్నటువంటి క్వార్టర్సు అన్నిటిని ఒకేసారి సీనియారిటీ ప్రకారము కార్మికులకు న్యాయబద్ధంగా వచ్చే విధంగా యాజమాన్యం చూడాలని, సింగరేణి క్వార్టర్స్ ను పంచడంలో కౌన్సిలింగ్‌ని రద్దు చేయాలని, కౌన్సెలింగ్ పెట్టి కార్మికులను మోసం చేయడం తగదని, అసలు ఈ కౌన్సిలింగ్ ఎందుకోసం పెడుతున్నారో కార్మికులకు తెలుసు, కార్మికులని భయభ్రాంతులకు గురిచేస్తూ మీది



క్వార్టరు కిందికి మార్చడం కోసం, కార్మికుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్టు కార్మికులు బాహాటంగానే చెబుతున్నారని," గెలిచిన సంఘాలు కౌన్సిలింగ్ పెట్టకుండా ప్రతి కార్మికుడికి సీనియార్టీ ప్రకారంగా క్వార్టర్ వచ్చే విధంగా చూడాలని,క్వార్టర్ పనులు పూర్తి కాకపోయినప్పటికీ ముందుగానే కార్మికులకు ఏకకాలంలో సీనియార్టీ ప్రాతిపదికన కేటాయించి, పనులు పూర్తయ్యేంతవరకు యాజమాన్యం చర్యలు తీసుకొని ఆ తరువాత కార్మికుడికి అలాట్మెంట్ లెటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 300 పైచిలుకు క్వార్టర్లు తయారైనట్టు వాటినే పంచే విధంగా యాజమాన్యం, గెలిచిన సంఘాలు కలిసి నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నదని, రామప్ప కాలనీలో నిర్మించే నూతన క్వార్టర్ల నుండి ప్రజా ప్రతినిధులకు జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్ గ్రంధాలయ చైర్మన్‌లకు, ఎలాంటి వారికి అయినా అవుటర్స్‌కు క్వార్టర్స్‌ను ఇవ్వకూ డదని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులకు క్వార్టర్స్ కేటాయించితే తక్షణమే ఖాళీ చేయించి కార్మికుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్, సెంట్రల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ వేణుగోపాల్ ,బ్రాంచ్ కార్యదర్శిలు రాములు, బాలరాజు, ఫిట్ సెక్రెటరీ పొనగంటి కష్ట ,కూకట్ల రాజయ్య, కొక్కు రాజమౌళి తదితరులు పాల్గొన్నారు..

ఒక మార్పు కోసం ఒక ఉద్యమం

ప్రజల్లో మార్పు రావాలి

మహాదేవపూర్ పరిశుభ్రమైన గ్రామం కావాలి

సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో 'ఒక మార్పు కోసం ఒక ఉద్యమం మొదలైంది. గ్రామ పరిశుభ్రతపై మొట్టమొదటి సారిగా వినూత్న కార్యక్రమానికి సర్పంచ్ శ్రీపతిబాపు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బుధవారం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామంలో నెల రోజుల పాటు కొనసాగనుందని అన్నారు. దుబ్బగూడెం మెయిన్ రోడ్డు గ్యాస్ గోదాం దగ్గర నుండి, నల్లగుంట పోచమ్మ గుడి వరకు రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలు, డ్రైనేజీ లోని చెత్త చెదారం,రోడ్డుపైకి చేరిన మట్టిని శుభ్రం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు ఉదయం 10గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుందని, అనేక సమస్యలు ఒకే కాలంలో పరిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు. మన ఇల్లు-మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుచేయడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు.మన పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఇంటి చెత్త ఇంటి ముందు డ్రైనేజీలో పడవేయకుండా మహిళల నుండి మార్పు రావాలని అన్నారు. చెత్త బుట్టల్లో సేకరించిన చెత్త ట్రాక్టర్ లో వేయాలని, ఊరు బయటకు పంపించే చెత్తతో డ్రైనేజీలు నిండిపోతున్నాయని అన్నారు. అపరిశుభ్రంగా ఉన్న కాలి స్థలాల యజమానులకు, ఇంటి నిర్మాణ సామగ్రి, ఇసుక, మట్టి ఇంటి ముందు ఉంటే నోటీసులు ఇచ్చి తొలగించడం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ నల్లా నీరు వృథాను అరికట్టడానికి ఇంటి యజమానులే ట్యాప్



లు బిగించుకోవాలని అన్నారు. లేకుంటే కలెక్షన్లు మూసివేయడం జరుగుతుందని అన్నారు. మహాదేవపూర్ పరిశుభ్రమైన గ్రామం కావాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ప్రజల ఆలోచన విధానంలో మౌలిక మార్పు తేవాలన్నదే మా పాలన లక్ష్యమని అన్నారు. మహాదేవపూర్‌ను ఆదర్శ గ్రామంగా మార్చాలన్నదే తమ కల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,వార్డు సభ్యులు సిరంగి రవీందర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ, విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు తస్నీరు అంకమ్మ నాయకులు కొల అశోక్, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రరాజధాని హైదరాబాద్ దిగ్బంధం తప్పదు

మహాజన సోషలిస్టు పార్టీ

నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి మాదిగ

నవతెలంగాణ - ములుగు

ముఖ్యమంత్రి స్పష్టంగా 2014 వరకు తాత్కాలిక ఉద్యోగాల్లో ఉన్నా అన్ని శాఖ ల ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కి కాలయాపన చేస్తున్న నిర్లక్ష్యానికి రాష్ట్రరాజధాని హైదరాబాద్ దిగ్బంధం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నమని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవిమాదిగ, జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు పరిపోగు అశోక్ అధ్యక్షతన చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలో రవిమాదిగ బుధవారం పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శిలను వెంటనే పర్మి నెంట్ చేయాలన్నారు. లేని పక్షంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, మహాజన పారిశుద్ధ్య కార్మికుల, ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో మహాజన సోషలిస్టు పార్టీ,మాదిగ, దండోరా నేతత్వంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని దిగ్బందిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ మహాజన పారిశుధ్య కార్మికుల, ఉద్యోగుల సమాఖ్య వ్యవస్థాపక కో ఆర్డీనేటర్ నెమలి నర్సయ్య



సంఘీబావం తెలిపారు. మహిళ విభాగం ములుగు జిల్లా అధికార ప్రతినిధి నవుడురి విజయలక్ష్మి, అనుబంధ విద్యార్థి సమాఖ్య మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, కార్యకర్త పడిధల అరవింద్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ కూలీ -కార్మిక,రైతు విభాగం జిల్లా సీనియర్ నాయకులు కోగీల సాంబయ్య లు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన....

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం గంగారం అడ్డ రోడ్డు వద్ద బుధవారం రాత్రి పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. కాటారం ఎస్సై చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 58 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అడిషనల్ కమాండెంట్ ప్రీతి కోమల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ



చిన్నపిల్లలకు మైనర్లకు వాహనాలు డ్రైవింగ్ కోసం ఇవ్వకూడదని అన్నా రు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఓటీపీలను ఇతరులకు షేర్ చేయవద్దని సూచించారు.ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు.



నూతన గ్రామపంచాయతీకి భూమి పూజ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎనకపల్లి గ్రామ గ్రామపంచాయతీకి మంజూరైన రూ.20లక్షలతో నూతన భవన నిర్మాణానికి ఎంపీపీ రాణిబాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అంబటిపెల్లి ఎంపిటిసి బీ జయశ్రీ, సర్పంచ్ కిష్టయ్య, పంచాయతీరాజ్ ఏఈ రవీంద్ర, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.



ఈనెల 31 వరకు జీవో నెంబర్ 58, 59

ములుగు తాహాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి

నవతెలంగాణ - ములుగు

జిఓ నెం 58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఈనెల మే 31 వరకు మీసేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని ములుగు తహాశీల్దారు మధురకవి సత్యనారాయణ స్వామి బుధవారం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29 ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించి మరో నెలరోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందని, మీ సేవా ద్వారా 2023 మే 31 లోపు దరఖాస్తు చేసుకోవాలనీ తహాశీల్దారు పేర్కొన్నారు.



ఇళ్ల స్థలాల క్రమబద్దీకరణకు మే 31 గడువు

తహసిల్దార్ అల్లం రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు మే 31 వరకు ప్రభుత్వం గడువు విదించిందని తహసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో రాజకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము మరియు కలెక్టర్ ఉత్తర్వుల జీవో ప్రకారం 58 59 అనుసరించి ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు మే 31వ తారీకు వరకు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. గతంలో 2014 లోపు సంబంధిత స్థలంలో నివాసం ఉండాలన్న నిబంధనను రాష్ట్ర ప్రభుత్వము సవరించిందని అన్నారు. ప్రస్తుతం 2020 జూన్ రెండు లోపు ఆధీనంలో ఉన్నట్లు సంబంధిత వ్యక్తి ఆధారాలు చూపవలసి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంకా ఏమైనా సందేహాలు ఏమైనా ఉన్నట్లయితే తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించి నివత్తి చేసుకోవచ్చని అన్నారు.



సామాజిక న్యాయవేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ ఆశీర్వచనాలు

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం(పిటి) గ్రామంలో ప్రముఖ రిటైర్డ్ ఉద్యోగులు చందా సుగుణ- నారాయణ ల కుమారుని వివాహానికి బుధవారం సామాజిక న్యాయవేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, గ్యాస్ కంపెనీ ప్రొప్రైటర్ ఎట్టి నిర్మల వారి అనుచరులతో కలిసి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చల్లా నారాయణరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల నారాయణ అనారోగ్యంతో మరణించాడు. వారి భౌతిక కాయానికి బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

డబ్బులిచ్చినోల్లకే డబల్ బెడ్ రూం ఇండ్లు..?

బండి కొనిస్తే మీకు ఇల్లు ఇప్పిస్తానన్నాడన్నా.. సర్పంచ్..? 20నుంచి 30వేలు ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు..? డబల్ ఇండ్ల కేటాయింపు సభలో ఆశావహుల ఆరోపణలు..? కొత్తపల్లిలో పేదింటి సొంత కలకు తూట్లు..?

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను బుధవారం లబ్దిదారుల కేటాయింపులో తీవ్రస్థాయిలో ఆశావహులు గ్రామసభలో తీవ్రంగా ధ్వజమెత్తారు. డబ్బులిచ్చినోల్లకే డబల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిౖరు. అంటూ ఒక్కసారిగా పేద కుంటుబాలు ఆక్రోశం వెళ్లగక్కారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 30 డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించారు. 210 మంది దరఖాస్తు చేసుకోగా, ఎంపికలో అధికారులు 38మంది లబ్ధిదారులు ఎంపిక చేసి, గ్రామసభ నిర్వహించి, ఎస్సీలకు 21, బీసీలకు 7, మైనార్టీలకు 2 డ్రా పద్ధతిలో కేటాయింపు జరిపారు. కాగా గ్రామంలో కొందరూ తాము అర్హులమేనంటూ గ్రామ సభ అనంతరం గ్రామ పంచాయితీ ఎదుట స్థానిక ప్రజా ప్రతినిధులపై దుమ్మెత్తి పోశారు. తమకు నిలువ నీడ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇదివరకూ 2సార్లు గ్రామ సభ నిర్వహించి తమ పేర్లను ఖరారు చేసినట్లు పేర్కొన్నారని మూడో గ్రామసభ వచ్చే సరికి తమ పేర్లు జాడ లేకుండా పోయాయని అన్నారు. స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు అంతా కలిసి అధికారులతో కుమ్మక్కై కొందరి చేతివాటం కారణంగా తమకు అన్యాయం జరిగిందని ఆగ్రహంతో నానా రకాల పద జాలంతో తిట్ల దండకం ఎత్తుకున్నారు. మేము బండి (ద్వి చక్ర వాహనం) కోనిస్తే మీకు ఇల్లు ఇప్పిస్తానని చెప్పి తమ పిల్లలతో లక్షల ఖర్చు స్థానిక సర్పంచ్ చేయించారని, అంటే డబ్బులిస్తే ఇల్లు ఇప్పిస్తారాని అసహనం వ్యక్తం చేశారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన వారికి మరలా ఇచ్చారు గానీ అసలైన అర్హులైన లబ్ధిదారులను మరిచారాని మండి పడ్డారు. ఇప్పటికైనా అసలుసిసలైన లబ్దిదారులకు ఇండ్లు కేటాయించాలని, తమకు రాబోవు కాలంలో గృహలక్ష్మి పథకం కింద అందిస్తామని చెబితే ఊరుకోబోమని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రూ. 30 వేలు తీసుకున్నారు.. ఆధారం ఉంది : గుగ్గిల్ల ఎల్లమ్మ కుమారుడు జాన్



మాకు డబల్ బెడ్ రూం ఇల్లు తప్పక ఇప్పిస్తామని రూ.30వేలు తమ వద్ద నుంచి తీసుకున్నారని, తమ వద్ద రుజువుతో సహా ఉందని, తప్పక బయట పెడతానని అన్నారు. తాము అర్హులమైనప్పటికీ మాపై వివక్ష చూపడం సరికాదు.

సర్పంచ్‌కు బండి కొనిస్తే ఇల్లు ఇప్పిస్తానని అన్నారు : గండి సమ్మక్క, కొమురయ్య





తనకు బండి (టూవీలర్) కొనిస్థే ఇల్లు ఇప్పిస్తానన్నాడు. ఇప్పటికే ఉద్యోగం లేక తన కొడుకు ఆంజనేయులు పొట్ట చేత పట్టుకుని పట్నం వెళ్లి జీవనం సాగిస్తున్నారని, తనకు డబల్ బెడ్ రూం ఇంటిపేరిట లక్షలు ఖర్చు పెట్టించడమే గాక, బైకు కొనిస్తె నీకు ఇల్లు పక్కగా వస్తుందని మభ్య పెట్టారని చెప్పారు. తీరా 2 గ్రామసభలలో త్న కొడుకు పేరు వచ్చిందని, చివరికి తొలగించారు.

డబ్బులు ఇచ్చిన వాళ్ళకే ఇస్తారట : గోవింద్ చంద్రయ్య



స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు , అధికారులకు, డబ్బులు ఇస్తేనే వారికి తప్పక ఇల్లు వస్తుందని అనుకోలేదు. తమ వద్ద డబ్బులు లేవు. అయినాతాము అప్పు చేసి డబ్బులు ముట్ట జెప్పామని అన్నారు. దయుంచి మరో మారు ఆలోచించి అర్హులైన వారికి డబల్ఇండ్లను ఇప్పించాలని ఉన్నత అధికారులను, ఎమ్మెల్యేను గ్రామస్థులం తా కోరుకుంటున్నారు.

మా దృష్టికి అలాంటివేమీ రాలేదు తహసీల్దార్ పూల్ సింగ్

డబల్ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా చేపట్టాం. డబ్బులు తీసుకుని ఇచ్చే పరిస్థితి మాదగ్గర లేదు. అలాంటివి ఉపేక్షించమని మరోమారు స్పష్టం చేస్తున్న. క్షేత్రస్థాయిలో అర్హులైన వారిని ఎంపిక చేసి, గ్రామంలో నిర్మించిన 30ఇండ్లు రిజర్వేషన్ ప్రాతిపదికన 21 ఎస్సీలకు, 7బీసీలకు, 2మైనార్టీలకు కేటాయించడం జరిగింది. ఇంకా మిగిలిన ఆశావహులకు గ్రామంలో 28 గుంటల ప్రభుత్వ భూమిలో మరి కొంతమంది ఇండ్లు లేని నిరుపేదలకు స్థలంతో పాటు, కేసీఆర్ ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద రూ. 3లక్షలు అందించే ప్రయత్నం చేస్తానని అన్నారు.

రామప్ప కాలనీ క్వార్టర్లు అన్ని ఒకేసారి కేటాయించాలి టీఎస్‌యూఎస్ నాయకులు కామెర గట్టయ్య

నవతెలంగాణ- కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి యాజమాన్యం నూతనంగా నిర్మించిన రామప్ప కాలనీ క్వార్టర్స్ సీనియార్టీ ప్రాతిపదికన మొత్తం ఒకేసారి కేటాయించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లిలో సింగరేణి సంస్థ నిర్మించిన 1000 డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్సను ఏప్రిల్ 7న పంపకం చేయనున్నట్లు, అది కూడా పూర్తిగా కేవలం కార్మికులకే అని అన్ని గనులకు సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. సర్క్యులర్ ప్రకారం కార్మికులు క్వార్టర్స్ అలాట్మెంట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. మళ్లీ కొద్ది రోజులకు రామప్ప కాలనీలో నిర్మించబోతున్న వేయి క్వార్టర్సు పూర్తి కాలేదని కేవలం 332 మాత్రమే పూర్తి అయినందున అవి మాత్రమే అలాట్మెంట్ చేయనున్నట్టు ఏప్రిల్ 7న యాజమాన్యం మరొక సర్క్యులర్ జారీ చేసిందన్నారు. క్వార్టర్స్ అలాట్మెంట్ కోసం సీనియర్ కార్మికులు పెట్టుకున్న దరఖాస్తుల సంఖ్య 667, బెటర్మెంట్ కోసం పెట్టుకున్న కార్మికుల సంఖ్య 496 మందికి ఏ ప్రతిపాదికన యాజమాన్యం క్వార్టర్స్ పంపిణీ చేస్తుందో తెలపకపోవడం సరికాదన్నారు. కార్మికుల పక్షాన పోరాడాల్సిన ప్రాతినిధ్య సంఘం ఏఐటీయూసీ, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ లు కార్మికులకు తీరని ద్రోహాన్ని తలపెడుతున్నాయని మండిపడ్డారు. రామప్ప కాలనీ క్వార్టర్స్ పూర్తిగా నిర్మాణం కాకున్నా సరే గతంలో టి టు క్వార్టర్స్ అలాట్మెంట్ చేసిన విధంగా కేవలం కార్మికులకే ఏకకాలంలో సీనియార్టీ ప్రాతిపదికన కేటాయించాలని డిమాండ్ చేశారు. క్వార్టర్లకు కౌన్సిలింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎవరైనా అధికారులకు, ఇతరులకు క్వార్టర్ల అలాట్మెంట్ జరిగి ఉంటే తక్షణమే వారందరినీ కాళీ చేయించి కార్మికులకు క్వార్టర్లు అందించకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల ప్రసాద్ రెడ్డి, దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్,రాళ్ల బండి బాపు,కల కోటి లింగయ్య, జయశంకర్,సిహెచ్.లక్ష్మీనారాయణ, నరసయ్య,సిహెచ్ చంద్రశేఖర్, ఈ .శ్రీధర్, ఈ .సంపత్, ఏ.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి బుధవారం సందర్శించారు. వరి ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి రైతులకు సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దని రైతులకు అండగా రాష్ట్ర ప్రభు త్వం ఉంటుందన్నారు. కొనుగోలు విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే జిల్లా పరిషత్ చైర్మన్‌లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షినీరాకేష్ దృష్టికి తీసుకువెళ్లి ప్రతి గింజ కొంటామని అన్నారు. చైర్మన్ వెంట సీఈఓ రాజబాపు,రైతులు ఉన్నారు.

మే6న ఆహార శుద్ధి పరికరాల ప్రదర్శన

నవతెలంగాణ-సుబేదారి

మే6న ఆహార శుద్ధి పరికరాల ప్రదర్శన చేస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హరి ప్రసాద్ తెలిపారు.బుధవారం తమ కార్యాలయంలో వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ, హైదరాబాద్‌తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆహార శుద్ధి యంత్ర పరికరాల ప్రదర్శన వరంగల్ జిల్లాలో మే 6న హనుమకొండలోనిఅంబేద్కర్ భవన్ లో నిర్వహించబడును అని తెలిపారు. ఆహార శుద్ధి యంత్ర పరిశ్రమలకు కావలసిన ఆధునిక యంత్ర పరికరాలు లబ్ధిదారుల అవగాహన కొరకు ప్రదర్శింపబడునని అన్నారు. ఈ ప్రదర్శనలో హైదరాబాదు తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు పథకము గురించి ఆహార శుద్ధి పరిశ్రమలలో గల అవకాశాలను వివరిస్తారు.ఉమ్మడి జిల్లాల నుంచి వివిధ శాఖలకు సంబంధించిన డిఆర్డిఏ, మెప్మా, ఆర్టికల్చర్ ,అగ్రికల్చర్ ,అనిమల్ హస్బండరీ, ఫిషరీస్, ఎస్సీ ,బీసీ, మైనారిటీ కార్పొరేషన్ అధికారులు పాల్గొని తగిన సూచనలు ఇస్తారన్నారు. కావున ఔత్సాహికులైన వివిధ పథకాలకు సంబంధించిన స్వయం సహాయక గ్రూపు సభ్యులు, ఫుడ్ ప్రాసెసింగ్ పథకము దరఖాస్తుదారులు, సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులు, ఫుడ్ ప్రాసెసింగ్ ఆర్గనైజేషన్, దళిత బంధు ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఇట్టి ప్రదర్శనకు హాజరై ఆహార శుద్ధి యంత్ర పరికరాల పరిజ్ఞానాన్ని పొంది యూనిట్లను స్థాపించుటకు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ హరిప్రసాద్ తెలిపారు.